విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:205 | volume: 1, Issue:205 | ఆదివారం 22 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## టీపీసీసీ బాధ్యతలు స్వీకరించినప్పుడు పార్టీ పరిస్థితి క్లిష్టం



**వికారాబాద్:** తాను టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకుడు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీలో కొందరి నుంచి వ్యతిరేకత ఎదురైనా, నేతలందరినీ కలిసి తన ఆలోచనలను వివరించి వారిని ఒప్పించానని గుర్తుచేశారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలను వ్యక్తపరచడానికి ఎప్పటి నుంచో స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి కాంగ్రెస్‌లో లేదన్నారు. అంతర్గత విభేదాలు పార్టీ కార్యకర్తలకు అన్యాయం చేస్తాయని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. తెలంగాణలో పార్టీ పునరుద్ధరణ అందరి కృషి ఫలితమని ఆయన పేర్కొన్నారు. డీసీసీ అధ్యక్షులుగా కృషి చేసిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చామని, టిక్కెట్లు రాని వారికి ఎమ్మెల్సీ అవకాశాలు కల్పించామని తెలిపారు. మరో అరవై మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చినట్లు వెల్లడించారు. పార్టీలో పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని హెచ్చరించారు. మెరిట్ ఆధారంగానే అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు.డీసీసీ పదవి ఎంతో విలువైనదని, దాన్ని దుర్వినియోగం చేయకూడదని హితవు పలికారు. ప్రతిభ కనబరిస్తే ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి పదవులు కూడా సాధ్యమని అన్నారు. నాయకులు ప్రజల్లో ఉండాలని సూచిస్తూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, రాహుల్ గాంధీ పాదయాత్రలను ప్రస్తావించారు. దేశం కోసం త్యాగాలు చేసిన మోతీలాల్ నెహ్రూ, జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలను స్మరించారు.

## గ్రామీణ గృహాల మంజూరుకు కేంద్రానికి విజ్ఞప్తి



**హైదరాబాద్:** గ్రామీణ ప్రాంతాల్లో గడచిన పన్నెండు సంవత్సరాలుగా ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని పేర్కొంటూ, కనీసం ఈ ఆర్థిక సంవత్సరంలో మూడు లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ గృహ నిర్మాణాన్ని వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో పేదల గృహ నిర్మాణం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, పది సంవత్సరాల్లో కేంద్రం నుంచి ఒక్క ఇల్లు కూడా తీసుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. కేంద్రం సహకరిస్తే ఈ కార్యక్రమం మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ రెండో దశలో అధికారికంగా చేరిందని, ఇంటింటికీ నిర్వహించిన సర్వే ద్వారా పదకొండు లక్షల యాభై ఏడు వేల అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించినట్లు వివరించారు. గత పన్నెండు ఏళ్ల పెండింగ్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ ఆర్థిక సంవత్సరంలో మూడు లక్షలు, వచ్చే ఏడాది మరో రెండు లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి వెల్లడించారు. పేదలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆందోల్‌లో పరిశ్రమల విస్తరణకు ప్రోత్సాహం



**సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం పోసానిపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్డీ డిస్టిలరీని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆందోల్ నియోజకవర్గాన్ని విద్య, వైద్య రంగాల కేంద్రంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు.సింగూర్ ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం నలభై వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని, త్వరలో మరో లక్ష ఎకరాలకు నీరు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. రైతులకు స్థిరమైన నీటి వనరులు కల్పించడం ద్వారా వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు, ముఖ్యంగా మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆర్ఆర్డీ డిస్టిలరీ యాజమాన్యాన్ని అభినందిస్తూ, స్థానికులకు ఉపాధి కల్పించడం శ్లాఘనీయమన్నారు. భవిష్యత్తులో ఈ పరిశ్రమ మరింత విస్తరించి మరో ఐదు వందల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఆర్ఆర్డీ డిస్టిలరీ నిర్వాహకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇజ్రాయెల్ నుంచి భారత్‌కు "గోల్డెన్ హరైజన్" క్షిపణి ఆఫర్?






**న్యూఢిల్లీ:** ఇజ్రాయెల్ ప్రభుత్వం భారత్‌కు "గోల్డెన్ హరైజన్" పేరుతో గగనతలం నుంచి ప్రయోగించే బాలిస్టిక్ క్షిపణిని అందించేందుకు అంగీకరించినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఈ క్షిపణిని సుఖోయ్ సు-30 ఎంకెఐ యుద్ధవిమానాల నుంచి ప్రయోగించే విధంగా రూపకల్పన చేసినట్లు సమాచారం. ఇప్పటివరకు ఈ వ్యవస్థను మరే ఇతర దేశానికి ఆఫర్ చేయలేదని రక్షణ వర్గాలు పేర్కొంటున్నాయి.సుమారు 800 కిలోమీటర్ల పరిధి కలిగిన ఈ క్షిపణి ద్వారా శత్రు దేశాల దీర్ఘశ్రేణి గగనయాన యుద్ధవిమానాలు, భూస్థాపిత వాయు రక్షణ వ్యవస్థల పరిధికి దూరంగా నుంచే లక్ష్యాలను ఛేదించవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. దీని ద్వారా వ్యూహాత్మక స్థాయిలో ముందస్తు దాడుల సామర్థ్యం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అయితే కీలకమైన ప్రశ్న ఏమిటంటే, భారత్ ఇలాంటి విదేశీ వ్యవస్థను స్వీకరించాలా లేదా స్వదేశీ గగన ప్రయోగ బాలిస్టిక్ క్షిపణి అభివృద్ధి దిశగా అడుగులు వేయాలా అన్నది. స్వదేశీ అభివృద్ధి చేపడితే రూపకల్పన, పరీక్షలు, ధృవీకరణ ప్రక్రియలు ఆపరేషనల్ అవసరాలకు అనుగుణంగా సమయానికి పూర్తవుతాయా అనే అంశం కూడా పరిశీలనీయమైంది. రక్షణ రంగంలో స్వావలంబనకు ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, తక్షణ వ్యూహాత్మక అవసరాలు మరియు దీర్ఘకాలిక స్వదేశీ అభివృద్ధి లక్ష్యాల మధ్య సమతౌల్యం ఎలా సాధిస్తుందో కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆసక్తికరంగా మారింది.

## ఆస్పత్రిలో వైద్యుల లేమి..



**రాయ్‌పూర్:** ఆస్పత్రిలో వైద్యులు, నర్సులు అందుబాటులో లేకపోవడంతో స్వీపర్ ప్రసవం చేయడానికి ప్రయత్నించిన ఘటన ఛత్తీస్‌గఢ్‌లో వెలుగులోకి వచ్చింది. సుర్గుజా జిల్లాలోని లఖన్‌పుర్ గ్రామ కున్నీ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఈ సంఘటనలో శిశువు మృతి చెందడం విషాదాన్ని మిగిల్చింది. గౌరీ యాదవ్ అనే గర్భిణికి రాత్రి సమయంలో పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే అక్కడ డాక్టర్, సిబ్బంది నర్సు లేరని తెలిసింది. ఈ నేపథ్యంలో అక్కడ పనిచేస్తున్న స్వీపర్ శ్యామ్ పతి గర్భిణిని పరీక్షించి చేర్పించారు. మరుసటి రోజు ఉదయం ప్రసవం చేయడానికి ప్రయత్నించే సమయంలో శిశువు అడ్డంగా తిరిగినట్లు సమాచారం. ఆ సమయంలో ఆస్పత్రికి చేరుకున్న వైద్యుడు ప్రసవం పూర్తి చేసినప్పటికీ, అప్పటికే శిశువు ప్రాణాలు కోల్పోయింది. సమయానికి వైద్యులు అందుబాటులో లేకపోవడమే ఈ విషాదానికి కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. డాక్టర్, నర్స్ ఉంటే తమ బిడ్డ ప్రాణాలు నిలిచేవని వాపోయారు. ఘటనపై దర్యాప్తు కోసం బ్లాక్ స్థాయి అధికారిని పంపినట్లు వెల్లడించారు. ఆ రోజు విధులకు ఒక నర్సును నియమించగా ఆమె హాజరుకాలేదని, ఇతర సిబ్బంది సెలవులో ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో ముగ్గురు నర్సులు మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. నిర్లక్ష్యం తేలితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బ్రీచ్ ప్రెజెంటేషన్ అంటే ప్రసవ సమయంలో శిశువు తలకు బదులుగా కాళ్లు లేదా ఇతర భాగం ముందుకు రావడం. ఇలాంటి సందర్భాల్లో సాధారణ ప్రసవం కంటే శస్త్రచికిత్స అవసరం అవుతుంది. గర్భిణులు ముందస్తు పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు పాటించడం అత్యంత అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

## చిలీ రాజధానిలో ఘోర పేలుడు



**శాంటియాగో:** చిలీ రాజధాని శాంటియాగోలో గురువారం ద్రవ రూప గ్యాస్‌ను తరలిస్తున్న ట్రక్కు బోల్తా పడి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, పదిహేడు మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ట్రక్కు డ్రైవర్ కూడా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం ట్రక్కు అదుపు తప్పి రహదారిపై ప్రమాదానికి గురైంది. కొద్ది నిమిషాల్లోనే వాహనంలో మంటలు చెలరేగి భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. స్థానిక గ్యాస్ సంస్థకు చెందిన ఈ వాహనం ప్రమాదానికి గురైన వెంటనే మంటలు వేగంగా వ్యాపించాయి. పేలుడు తీవ్రత కారణంగా సుమారు నూట యాభై నుంచి రెండు వందల మీటర్ల పరిధిలోని యాభై వాహనాలు దెబ్బతిన్నాయి. ఎగిసిపడిన శకలాలు సమీపంలోని మూడు వ్యాపార స్థలాల ప్రాంగణాల్లో పడినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని, ఒకరి శరీరం పూర్తిగా కాలిపోయిందని స్థానిక పరిపాలన అధికారులు వెల్లడించారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. నగర భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించే అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు.

## JEE మేన్స్ 2026 లో అల్ ఇండియాలో 5 వ ర్యాంక్ సాధించిన జక్కు ప్రనోన్య




**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 21** సిరికొండ మండలం చిన్న వాల్ గోట్ గ్రామానికి జక్కు ప్రవీణ్ స్వరూప కూతురు ప్రాణన్య రెండు రోజుల క్రితం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ 2026లో 99.18% ఆల్ ఇండియాలో ఐదవ ర్యాంకు తెలంగాణలో ఫస్ట్ ర్యాంకు జక్కు ప్రణన్య సాధించింది. జక్కు ప్రానో న్య గురించి తెలుసుకున్న చిన్న వల్గొట్ సర్పంచ్ దాడివే గణేష్ మరియు ఉప సర్పంచ్ రొండ్ల గోవర్ధన్ అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన చిన్న వాళ్ళు కూడా గ్రామానికి జేఈఈ లో ఆలిండియాలో 5వ ర్యాంకు రావడం ఎంతో గర్వకారణమని తెలిపారు. ఎంతో కష్టపడి చదివించిన తల్లిదండ్రులకు మన ఊరు కు ఎంతో గర్వకారణం అంతేకాకుండా ఇంకా జీవితంలో ఇంకా పై స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని జక్కు ప్రానోన్యను అభినందించారు.

## రామాలయం గోపురంపై చంద్రబింబం ఆభరణం



**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మండలం** గంభీరావుపేట మండల కేంద్రంలోని రామాలయం గోపురం పైన శుక్రవారం రాత్రి అరుదైన దృశ్యం భక్తులకు దర్శనమిచ్చింది సాక్షాత్తు చంద్రుడే రామాలయం గోపురం పైన ఆభరణంగా నిలిచాడు ఈ అద్భుత దృశ్యం భక్తులని మైమరిపింపజేసింది ఇది ఒక దైవసంకల్పంగా భావించి ఎంతో ఆనందించారు

## పులులు సంచరిస్తున్న గ్రామాలు అప్రమత్తంగా ఉండాలి

**-మన గ్రామా శివాల్లోకి పెద్దపులి వచ్చే అవకాశం ఉంది...**

**-రైతులకు అవగాహన కల్పిస్తున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దీప్తి...**

**మన వార్తా ప్రతినిధి గంభీరావుపేట మండలం ఫిబ్రవరి 20** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభరావుపేట



మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ గ్రామంలో శు క్రవారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దీప్తి గారు ముస్తఫా నగర్ గ్రామపంచాయతీ వద్ద గ్రామస్తులు మన పక్క మండలం కోనరావుపేట తంగళ్ళపల్లి మండలాలు చిరుత సంచరిస్తుందని గ్రామ రైతులు జాగ్రత్తగా ఉ ండాలని ఆమె సూచించారు రైతులు పొలం వద్ద ఉన్న పశువులు గొర్రెలు, బఱ్ఱు ఆవులు గాని వాటిని ఊరి దగ్గరలో కట్టే వేసుకోవాలని చెప్పారు రైతులు పొలాల వద్ద ఒక్కరు పోవద్దని ఇద్దరు ఏదో నలుగురు కలిసి వెళ్లాలని ఆమె సూచించారు కావున ప్రతి ఒక్కరు రైతులు గ్రహించి అప్రమత్తంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉ ప సర్పంచ్ శివందిదేవేందర్ మాజీ వార్డ్ సభ్యులు బండ రమేష్ బండ దేవయ్య శేరిపల్లి రాజు కుడుకలతిరుపతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## స్థానిక సర్పంచ్ మల్లు గారి పద్మ నరస గౌడ్ ఆధ్వర్యంలో

**కేకే మహేందర్ రెడ్డి సహకారంతో కొత్త మోటార్లు**



**మన వార్తా ప్రతిని ధి ఫిబ్రవరి 20 గంభరాపేట మండలం** గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీలో 9వ వార్డు 10వ వార్డు లలో నెలకొన్న నీటి సమస్య తీర్చడానికి మండల అధ్యక్షుడు హమీద్ ద్ కేకే మహేందర్ రెడ్డి సహకారంతో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే 5 కొత్త మోటార్లు మంజూరు చేసి స్థానిక సర్పంచ్ మల్లు గారి పద్మ నరసాగౌడ్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి స్థానిక వార్డు సభ్యులు కలిసి బిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు


## బండసోమరం షిర్డీ సాయి బాబా ఆలయంలో 24వ వార్షికోత్సవం...



**-గత 24 సంవత్సరాలుగా అన్నదాన చేస్తున్న రావి శ్రీనివాస్ రెడ్డి...**


**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బండ సోమరం గ్రామంలోని శిరిడి సాయి దేవాలయంలో 24వ వార్షికోత్సవాలని పురస్క రించుకొని రావి శ్రీహిత రాజేందర్ రెడ్డి , దీపిక శ్రీనివాస్ రెడ్డి , సుమంతి నరసింహారెడ్డి కాటిక అనుజా రాణి జంగయ్యల ఆధ్వర్యంలో శనివారం రోజు ఉదయం 6 గంటల 30 నిమిషాలకు పతావిష్కరణ , 7 గంటలకు గణపతి హెదీమం , 8 గంటలకు ధుని పూజా , 8 గంటల 30 నిమిషాలకు సాయి బాబాకి ప్రత్యేక అభిషేకాలు , మధ్యాహ్నం 12 గంటలకు మహ హారతి , 12 గంటల 30 నిమిషాలకు సాయి తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగింది. మహా అన్నదాన కార్యక్రమాన్ని రావి శ్రీనివాస రెడ్డి గత 24 సంవత్సరాలుగా ఈ మహత్తర అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కమిటి సభ్యులు మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా బాబా ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న రావి శ్రీనివాస్ రెడ్డికి ఆలయ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని , అలాగే ఆలయంలో పలు మహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చేపడుతున్నామని , ఈ కార్య క్రమానికి సహకరిస్తు విజయ వంతం చేస్తున్న గ్రామ పెద్దలకు ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని , రానున్న భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని , ఇట్టి బాబా ఆలయ అభివృద్ధికి సహయ సహకారాలు అందిస్తున్న వారందరికీ బాబా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటిక అనుజారాణి జంగయ్య , ఉప సర్పంచ్ నల్లమాసు రాజు , వార్డు సభ్యులు సురపంగా స్వామి , మైసమ్మ , నల్లమాసు భాను , ఎర్రం శ్రావణి బిక్షపతి , కొల్తూరి బాలరాజు , మజ్జిగ సంతోష , ఏమల్ల లావణ్య గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల మాసు అశోక్ గౌడ్ , పెద్దలు బురుగు లక్ష్మారెడ్డి , భగవంతు రెడ్డి , శంకర్ రెడ్డి , భాస్కర్ , నరసింహ , సింగిల్ విండో మాజీ చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి , చందు పట్ల గ్రామ సర్పంచ్ కంకర్ల లక్ష్మీ కిష్టయ్య , మాజీ సర్పంచ్ చిన్నం పాండు బండ సోమవారం గ్రామస్తులు , సాయి భక్తులు తదితరులు పాల్గొన్ని శిరిడి సాయిబాబా ఆశీస్సులు పొంది నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని శిరిడి సాయిబాబాను వేడుకున్నట్లు తెలిపారు.

## అన్ని సబ్జెక్టులు చదవాలి రాయాలి



**మన వార్త (ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట,ఫిబ్రవరి 21 :** పదో తరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ వద్ద ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. కిచెన్,హెూవంట గది,హెూస్టోర్ రూమ్,హెూభోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తరగతి గదుల్లో బోధన కొనసాగుతుండగా,హెూపరిశీలించారు. పదో తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అన్ని సబ్జెక్టుల సిలబస్ పూర్తి అయిందా అని ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు. సైన్స్ కు సంబంధించి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో నాడీకణ నిర్మాణ నమూనాను బోర్డుపై గీసి దాని భాగాలు వివరిం చాలని సూచించారు. పలువురు విద్యార్థులు గీయగా, వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి విద్యాలయంపైన అదనపు తరగతి గదుల నిర్మాణాలపై టీజీఈడబ్ల్యూఐడీసీ ఏఈల నుంచి ఆరాతీశారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.

## కంచర్ల కిషన్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడం అత్యంత బాధాకరం



**- భార్య పద్మ, ముగ్గురు ఆడపిల్లలతో క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబం...**

**( మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి :21** అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఆకుల మురళి గౌడ్ కు గ్రామస్తులు దృష్టికి తీసుకురావడంతో వారి కుటుంబాన్ని పరామర్శించాను. మానవత్వంతో నా వంతుగా 50 కిలోల క్వాలిటీ బియ్యం సహాయం అందజేయడం జరిగింది ఇట్టి కష్టసమయంలో బాధిత కుటుంబాని కి అండగా నిలవడం మన అందరి బాధ్యత. సామాజిక సేవా కార్యకర్త అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఈ కార్యక్రమంలో మండల రజకసంఘం అధ్యక్షులు కంచర్ల నర్సింలు, గ్రామ రజక అద్యక్షులు రవి,శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డిపేటలో ఘనంగా గొర్ల మేకలు అంగడి ప్రారంభం



**(మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి :21**శనివారం రోజు న ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకవర్గం ఏఎంసీ. మార్కెట్ కమిటీ చైర్మన్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు 9.30 నిమిషాలకు. కొబ్బరికాయ కొట్టి అంగడి ప్రారంభించారు. వివిధ గ్రామాల నుండి మేకలు గొర్రెలు వ్యాపారస్తులు తీసుకోవచ్చారు. మొదటి రోజే దాదాపు ఐదు లక్షలు. లావాదేవాలు జరిగాయి. మండల ప్రజలు ఎల్లారెడ్డిపేటలో మేకల గొర్ల అంగడి నిర్వహించడం చాలా సంతోషకరమని వ్యాపారస్తులు అమ్మకదారులు ఎంతో మేలు జరుగుతుందని మండలంలో సానుకూల ధరలకు దొరకడం మొదటి రోజే సంతోషం వ్యక్తం చేశారు. నీటి సౌకర్యం నిర్వహిస్తామని. సర్పంచ్ ఎలగందుల నరసింహులు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి పాలకవర్గం మాజీ జెడ్పిటిసి లక్ష్మణరావు ఎంపిటిసిలు .వివిధ నాయకులు. హాజరయ్యారు.

## హరిదాస్ నగర్ లో సీసీ రోడ్డు భూమిపూజా చేసిన మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ,సేర్పంచ్



**(మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి:21** రాజన్న సిరిసిల్ల జిల్లా,ఎల్లారెడ్డి పేట మండలం, హరిదాసు నగర్ గ్రామంలో ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్, తో హరిదాస్ నగర్ గ్రామ సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్, NREGS ద్వారా 10,లక్షల తో సిసి రోడ్డు భూమి పూజ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డిపేట మండల ఫోరం అధ్యక్షులు దోమటి నర్సయ్య, ఏఎంసీ డైరెక్టర్ మెండే శ్రీనివాస్ ,ఉపసర్పంచ్ సతీష్, గ్రామ శాఖ పరిశ్రమలు, గంగయ్య, లక్ష్మణ్, రామచంద్రం, వంగ మల్లారెడ్డి, వెంకటేష్ మూర్తి, గ్రామపంచాయతీసెక్రెటరీ రమేష్,ఉపసర్పంచ్ సతీష్ వార్డ్ మెంబెర్ ఎల్లారెడ్డి ,మమతా, సాత్విక, వనిత, మరియు మనుక సతీష్, చెగంటి దేవయ్య ,మనుక దేవయ్య, వట్టేలా రవి,రాకేష్, పర్సరాములు, మరియు ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# మాట నిలబెట్టుకుంటున్న సర్పంచ్...

**-ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బాధిత కుటుంబానికి రూ.10 వేల సహాయం...**



**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 21 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన కట్ట పోచయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం సర్పంచ్ మామిడి రాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కష్టసమయంలో కుటుంబానికి అండగా నిలిచి సహాయం చేయడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి శ్రీనివాస్,అంతటి శ్రీకాంత్,కూనబోయిన రఘు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తే గ్రామం నుండి బహిష్కరిస్తాం...



**-సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్...**

**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 21(మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ ఈవో ప్రదీప్ ఆధ్వర్యంలో సర్పంచ్ చంద్రశేఖర్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు, నూతన పాలకవర్గం ఏర్పాటయ్యాక మొదటి గ్రామసభను నిర్వహించారు, గ్రామ సభకు హాజరైన గ్రామస్తులు పలు సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకుపోయారు, గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని సరిపడా నీరు ఉన్న సరిగా నీరు రావడంలేదని నీళ్లు సరఫరా అవుతున్న సమయంలో ఉదయం విద్యుత్ సరఫరా నిలిపివేయించాలని లేదంటే నల్లాలకు బిగించిన మోటార్లను తొలగించాలని గ్రామస్తులు సర్పంచ్ చంద్రశేఖర్ ను కోరారు. గ్రామ శివారులో పరిశ్రమలు ఉన్నందున గంజాయి విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మందుబాబులకు అడ్డాగా మారిందని అసాంఘిక కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నాయని, వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు, మండల కేంద్రంలో బస్టాండ్ లేక బస్సు కోసం వేచి ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బస్టాండ్ నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు, గ్రామ శివారులో ఉన్న రాధా పరిశ్రమ నుండి వెలువడుతున్న కాలుష్యం నీటితో పంటలు ఎండిపోతున్నాయని తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటించాలని లేదని మందులు సైతం సరిగా ఇవ్వడం లేదని గ్రామసభలో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు, గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న పరిశ్రమల ద్వారా వచ్చేటటువంటి నిధులను మరియు గ్రామపంచాయతీ ఆదాయ వ్యయ వివరాలను పంచాయతీ ఈవో ప్రదీప్ గ్రామస్తులకు చదివి వినిపించారు, నాలుగు రోజులుగా నిర్వహించిన మహాశివరాత్రి పురస్కరించుకొని సోమేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవ ఉత్సవాలకు దాతల ద్వారా వచ్చిన రూపాయల వివరాలను జాతరకు సంబంధించిన ఖర్చు వివరాలను సర్పంచ్ చంద్రశేఖర్ గ్రామస్తులకు తెలిపారు, ఆరు లక్షల పైన దాతలు ఇవ్వడం జరిగిందని సుమారు 20 లక్షల వరకు ఖర్చు పెట్టడం జరిగిందని దాతల సహకారంతో వచ్చిన డబ్బులు పోను మిగతా డబ్బులు తన సొంత డబ్బులు పెట్టి ఉత్సవాలను నిర్వహించిన తెలిపారు, అనంతరం సర్పంచ్ చంద్రశేఖర్ వార్డు సభ్యులు బిజెపి మండల అధ్యక్షులు రాజు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించడం జరుగుతుందని గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని యువత గంజాయి సేవిస్తూ చెడు మార్గాన వెళ్లడం జరుగుతుందని ఎవరైనా గంజాయి విక్రయిస్తే అట్టి ఆధారాలు చూపిస్తే వారిని గ్రామ బహిష్కరణ చేయడం జరుగుతుందని వారు తెలిపారు, నూతనంగా ఇల్లు నిర్మించుకునే వారు ఎవరికి కూడా డబ్బులు ఇవ్వకూడదని గ్రామపంచాయతీ నాంస్ ప్రకారమే డబ్బులు చెల్లించాలని ఎవరైనా అదనంగా డబ్బులు అడిగిన ఎవరికి ఇవ్వకూడదని వారు గ్రామస్తులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్ ఉ పసర్పంచ్ భాను ప్రసాద్,, రాజు, ఆలూరి రవి, ఆకాష్ గౌడ్, సునీల్, శ్యామల,తో పాటు లక్ష్మారెడ్డి, నవీన్, శ్రీనివాస్, గోపాల్, జాకీర్, వెంకట్ గౌడ్, నర్సా గౌడ్, శ్యామ్, శ్రీమన్, సాజిత్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్వహణ ఉపాధ్యాయుల పనితీరు భేష్

**-పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో సర్పంచ్ అంజన్ బాబు...**

**మధిర, ఫిబ్రవరి 21( మన వార్త ):**ప్రతి నెల 4 వ శనివారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే పీటీఎం మీటింగు శనివారం యూ పిఎస్ ఖమ్మంపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.వి సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ అంజన్ బాబు,ఏ ఏ పి సి చైర్మన్ మాణిక్యమ్మ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై ప్రభుత్వం ఎన్నో రకాల చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం కల్పించే సదుపాయాలను,తల్లిదండ్రులు వినియోగించుకొని విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి వారి భవిష్యత్తు అద్భుతంగా ఉండేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పరస్పర సహకారంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం, స్కావెంజర్ ల నియామకం వంటి మంచి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకుందని పేర్కొన్నారు గ్రామస్తులు తల్లిదండ్రులు సహకారంతో ఉపాధ్యాయుల కృషితో అన్ని అంశాల్లో ఖమ్మంపాడు పాఠశాల మండలంలోనే ముందుండటం సంతోషదాయకమని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థుల చదువు, పాఠశాల పరిశుభ్రత మధ్యాహ్నం భోజనం ఉపాధ్యాయుల పనితీరు తదితర అంశాలపై గ్రామ సర్పంచ్ ఏ ఏ పి సి చైర్మన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. పాఠశాల అభివృద్ధిలో మా సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు జి టీ రామచంద్రారెడ్డి, షేక్ మదార్ ఆర్ బ్రహ్మారెడ్డి వి.లక్ష్మారెడ్డి వి.లక్ష్మీప్రసన్న కె.సునీత విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్స్ ప్రారంభించిన సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 21( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తాగునీటి కోసం స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ తన సొంత డబ్బులు వెచ్చించి ఆర్వో ప్లాంటును అందజేశారు, దీంతో విద్యార్థుల తాగునీటి సమస్య తీరింది అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు టాయిలెట్స్ లేక ఇబ్బందులు పడుతుశీడటంతో ఈజీఎస్ నిధుల ద్వారా మూత్రశాలలు నిర్మాణం చేపట్టారు మధ్యలోనే పనులు ఆపివేయడంతో సర్పంచ్ చొరవ తీసుకొని వాటిని పూర్తి చేసి విద్యార్థుల వినియోగంలోకి తీసుకొచ్చారు నూతనంగా ఏర్పాటు చేసిన టాయిలెట్స్ ను మరియు ఆర్వో ప్లాంట్ ను స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ ఉపసర్పంచ్ భాను ప్రసాద్ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఉపసర్పంచ్ లతోపాటు పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు, స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ విద్యార్థులు పాఠశాలకు సరిగా హాజరు కావడం లేదని పాలకవర్గ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పూర్తిస్థాయిలో పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని వారు కోరారు, పాఠశాలలో ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని పాఠశాల అంటే దేవాలయాలతో సమానమని పాఠశాలల అభివృద్ధికి ఎల్లప్పుడు ముందు ఉంటానని ఆయన తెలిపారు పాఠశాలలో విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసి కృషి చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తో పాటు సర్పంచ్ చంద్రశేఖర్ ఉపసర్పంచ్ భానుప్రసాద్ పాలకవర్గ సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు,

## గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీని ఏర్పాటు చేసిన అధికారులు...




**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 21 ( మన వార్త ప్రతినిధి)** బాల్య వివాహాలు నిర్మూలనపై ప్రతి ఒక్కరు నడుం బిగించాలని మెదక్ జిల్లా విజన్ ఎన్జీవో డైరెక్టర్ కైలాస్ అన్నారు. చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామంలో సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల సంక్షేమ రక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ చైర్మన్ గా సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్, కన్వీనర్లుగా అంగన్వాడీ టీచర్లు జ్యోతి, స్వప్న, భవాని, కమిటీ సభ్యులుగా ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఏర్పాటు చేయడం జరిగింది. మెదక్ జిల్లా విజన్ ఎన్జీవో డైరెక్టర్ కైలాస్, చిన్నశంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ లు మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణ కోసం ప్రతి ఒక్కరు నడుంబించాలని, మహిళా సంఘాలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బాల్య వివాహాలు నివారణ కొరకై ప్రచార రథంతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎ× నారాయణగౌడ్, సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ నర్సింహులు, వార్డు సభ్యులు భూపాల్, రామకృష్ణ, స్వామి, లావణ్య,పాలకవర్గం సభ్యులు అంగనాడి సూపర్వైజర్ అంజమ్మ సెక్రటరీ పద్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు వేణుగోపాల్, మహిళా సంఘాల నాయకురాలు, ఆశ వర్కర్లు, ఎన్జీవో ప్రతినిధి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ స్కూల్స్ లో ఐఏఎస్ ఐపీఎస్ ఫౌండేషన్ కు శ్రీకారం




**-ప్రారంభించిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు స్వర్ణగిరి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ పగిడాల జలందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐఏఎస్ , ఐపీఎస్ ఫౌండేషన్ కార్యక్రమాన్ని శనివారం రోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , సినీస్వర్ణగిరి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ సంయుక్తంగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా ఇలాంటి ఫౌండేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డా. పగిడాల జలంధర్ రెడ్డిని ముఖ్య అతిథులు శాలువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మహమ్మద్ అవేజ్ చిస్తి , జిల్లా విద్యాధికారి సత్య నారాయణ , మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , లింగ నరసింహారావు , ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రాం రెడ్డి , కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి , ప్రిన్సిపాల్స్ అపర్ణ , స్వాతి , పక్కీర్ కొండల్ రెడ్డి , స్కూల్ విద్యార్థులు , తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయానికి ప్రతీక కవలల అనుబంధం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) ఫిబ్రవరి 21**సమన్వయానికి ప్రత్యేకమైన అనుబంధానికి, పరస్పర అవగాహనకు ప్రతీక అని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య పేర్కొన్నారు. రేపు (ఫిబ్రవరి 22) అంతర్జాతీయ కవలల దినోత్సవాన్ని పురస్కరించుకుని, నేడు పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాలలోని 15 కవల జంటలను అభినంధించి వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపదమైనది. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, ఒకే క్షణంలో కవలలుగా ఈ లోకానికి అడుగుపెట్టి, జీవన ప్రయాణాన్ని కలిసి ప్రారంభించడం గొప్ప అదృష్టమని అన్నారు. కవలలు ఒకరికొకరు బలం, ప్రేరణగా నిలుస్తూ, చదువులోనూ, ప్రవర్తనలోనూ, విలువల్లోనూ ఆదర్శంగా నిలవాలని సూచించారు. కవలల మధ్య ఉన్న ఆ అనిర్వచనీయమైన అనుబంధం, మాటల్లో చెప్పలేనిదని అది భావాల్లో, నవ్వుల్లో, పరస్పర అర్థంలో ప్రతిఫలిస్తుందని తెలిపారు. జీవితంలో ఎన్ని సవాళ్లు వచ్చినా, పరస్పర సహకారంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ 2,వ వార్షికోత్సవం 6 గ్రామాల భజన మండలి సభ్యుల కు సన్మానం

**(మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి: 21**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయ రెండవ వార్షికోత్సవం ఆదివారం జరుగుతుందని సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య, శనివారం తెలిపారు నూతనంగా ఆంజనేయస్వామి పల్లకి ని నిర్మాణం చేసి ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని కూడా ప్రతిష్టిస్తున్నారని అన్నారు, ఆదివారం ఉదయం పల్లకి సేవలో స్వామివారి ఊరేగింపు భజనలతో అత్యంత వైభవంగా శోభాయాత్ర జరుపుతామన్నారు, అంతే కాకుండా వివిధ గ్రామాలలో భజన మండలి సభ్యుల ను ఆహ్వానించి సుమారు 100 మంది సభ్యులకు సన్మానం చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో జిల్లా స్థాయిలో అవార్డులందుకున్న సిరిసిల్ల. బండ లింగంపల్లి. దుమాల. రాచర్ల గొల్లపల్లి. గూడెం. అల్మాస్పూర్. బొల్లారం లింగంపల్లి గ్రామాల భజన బృందాలను సన్మానించడం జరుగుతుందన్నారు,గ్రామస్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు, హనుమాన్ దేవాలయ చైర్మన్ లద్దునూరి హనుమాన్లు, ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు

## జడ్పీటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో 42 శాతం అమలు చేయాలి



**జహీరాబాద్, ఫిబ్రవరి 21 (మన వార్త):** రానున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలని బిసి జేఏసీ అధ్యక్షులు కొండాపురం నర్సింలు డిమాండ్ చేశారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేటు హోటల్లో బిసి నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బిసి సామాజిక వర్గాల రాజకీయ భవిష్యత్తుపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను అధికారంలో వచ్చిన తర్వాత బిసి లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీ లకు మోసం జరిగిందని, ఇప్పటికైనా జరుగబోయే స్థానిక ఎన్నికల్లో న్యాయ పూరితమైన బీసీ రిజర్వేషన్ అమలు చెయ్యాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కొండాపురం నర్సింలు, కార్యదర్శి శంకర్ సాగర్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, నాయకులు మోహన్, గోపాల్, శ్రీకాంత్ బాలకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## పౌర సరఫరాల అధికారికి రేషన్ డీలర్ల డేటా అందజేత...



**-మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గంగాదేవి మహేష్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ , మండల రేషన్ డీలర్ల ఆతరైజేషన్ , కులం సర్టిఫికెట్లు , డీలర్లకు సంబంధించిన డేటాను జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి ఆదేశాల మేరకు భువనగిరి మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గంగాదేవి మహేష్ ఆధ్వర్యంలో శనివారం రోజున జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి మేడమ్ కి అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ , భువనగిరి రేషన్ డీలర్ల ఉపాధ్యక్షులు చింతల మల్లేశం , ప్రధాన కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్ , బిజ్జాల శ్రీనివాస్ , కార్యవర్గ సభ్యులు , ఉడుత రమేష్ , పిట్టల అశోక్ , మొదలైన రేషన్ డీలర్లు పాల్గొనడం జరిగింది.

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం...



**-నేడొక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్తా జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21** సోమవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యధాతథంగా కొనసాగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడొక ప్రకటనలో తెలిపారు. తేది 23 ఫిబ్రవరి 2026 న సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమం యధావిధిగా ఉంటుందని ప్రజల సమస్యల పై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే కలెక్టరేట్ కు వచ్చి ఫిర్యాదులు ఇవ్వవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## చేయూత మిత్ర ఫౌండేషన్ తరపున నిరుపేద కుటుంభానికి 17000 వితరణ



**(మన వార్త ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 21:**ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కంచర్ల కిషన్ ఇటీవల మరణించారు, ఆయనకు ముగ్గురు చిన్న ఆడపిల్లలు ఉండడంతో ఎల్లారెడ్డి పేట మండలానికి చెందిన చేయూత మిత్ర ఫౌండేషన్ తరపున కంచర్ల కిషన్ కుటుంభానికి 17000/- వితరణ చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు కుంబాల సుధాకర్ రెడ్డి,సభ్యులు జవాజీ మహేందర్ గౌడ్, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, గన్నా మల్లారెడ్డి, కోల చంద్రశేఖర్ గౌడ్,గంప శంకర్, పాల్గొన్నారు,

## కార్మికులకు ఇచ్చిన హామీలను ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో అమలు చేయాలి...



**మధిర ఫిబ్రవరి21( మన వార్త):**సీఐటీయూ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు ఆశా కార్యకర్త సమస్య పరిష్కారం కోసం ఫిబ్రవరి 23న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు పిలుపునిచ్చారు. ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక వైద్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మద్దాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని గత కొన్ని నెలలుగా పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ.ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు 18వేలు ఫిక్స్ డ్ వేతనాలు పెంచుతామని,ఉద్యోగ భద్రత, పీఎఫ్,ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్,ఇన్సూరెన్స్ లను ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో చర్చించి వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశామనీ నేటికీ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు అనేక నిరసనలు చేశామని గుర్తు చేశారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు ఆశా వర్కర్లు,ఇతర కార్మికులు ఒత్తిడికి గురవుతున్నారనీ తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల ల సమస్యలు, సంఘటిత అసంగటిత కార్మికుల సమస్యలు ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో కార్మికులకు ఇచ్చిన హామీలను చర్చించి అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశా వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి నంద్రు సుధారాణి, ధనలక్ష్మి, నాగమణి,స్వర్ణ పార్వతి తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి...

**-వెనుకబడిన విద్యార్థులకు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి....**

**-ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సూచించిన జిల్లా కలెక్టర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21** విద్యార్థి దశలో పదవ తరగతి అనేది మొదటి మెట్టు కాబట్టి విద్యార్థులు కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం రోజు భువనగిరి పట్టణంలోని బీచ్మహల్ల జిల్లా పరిషత్ హై స్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మొత్తం ఎంత మంది ఉన్నారని.. అడిగి తెలుసుకొని అందులో పదవ తరగతి చదివే విద్యార్థులు ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసు కున్నారు. పదవ తరగతి విద్యార్థులు అందరూ ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాల కి వస్తున్నారా.. లేదా ఎవరైనా గైర్హాజరు అవుతున్నారా..లేదా అని ఆరా తీశారు. తదనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులను ఫిజిక్స్ , గణితం సబ్జెక్టుల్లో లో ప్రశ్నలు వేశారు. రోజు ఉదయాన్నే 5 గంటలకు లేచి రెగ్యులర్ గా ఫార్ములాస్ ఒకటి రెండు సార్లు బట్టి పట్టినట్లయితే పాస్ మార్కులతో ఉత్తీర్ణత అయినట్టే అని తెలిపారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున కష్టపడి చదవాలన్నారు. సెలవులో వాగుల్లో , చెరువుల్లో ఈతకు వెళ్లి ప్రమాదాలు తెచ్చు కోకుండా , పరీక్షల మధ్యలో రెండు రోజులు కూడా పాఠశాలకు వచ్చి ప్రిపేర్ అవ్వాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకి కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించారు. రైస్ క్వాలిటీ సరిగా లేకపోవడంతో వెంటనే సంబంధిత సివిల్ సప్లయ్ అధికారులకు పోన్ చేసి బియ్యం వెంటనే మంచి బియ్యం సరఫరా చేయాలని , మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి కరమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# భార్య కనిపించడం లేదని పిర్యాదు



**జహీరాబాద్, ఫిబ్రవరి 21 (మన వార్త):** తన భార్య కనిపించడం లేదని జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇచ్చినట్లు ఎస్ఐ కె వినయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ పట్టణం కాంతరెడ్డి కాలనీ కి చెందిన ముస్తఫా తండ్రి కీ.శే. జమీర్ (26) పెట్రోల్ బంక్ లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. దిన చర్యలో భాగంగా శుక్రవారం పని ముగించుకుని, ఇంటికి వెళ్ళి ముస్తఫా తన భార్య ఆసియా తండ్రి ఖాసిం సాబ్ (19) తో కలిసి భోజనం చేసి రాత్రి 10 గంటలకు నిద్రించారు. రాత్రి 12 గంటలకు నిద్ర మేల్కొనగా భార్య కనిపించక పోవడం గమనించాడు. స్నేహితుల వద్ద, బంధువుల వద్ద వెతికినా భార్య ఆచూకీ తెలియలేదు. భార్య కనిపించడం లేదని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడంతో ఎస్ఐ కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## కేకే మహేందర్ రెడ్డి ప్రత్యేకత చొరవతో ఎగువ మానేరు మల్లన్న సాగర్ నీరు



**మన వార్తా ప్రతినిధి గంభీరావుపేట మండలం ఫిబ్రవరి 21** గంభీరావుపేట మండల కేంద్రంలో పత్రికా సమావేశం నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ ఎగువ మానేరు కింద సాగు అయ్యే పంట భూములకు సంబంధించిన నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి విజ్ఞప్తి చేసి మల్లన్న సాగర్ ద్వారా ఎగువ మానేరుకు నీటిని విడుదల చేసి ఎగువ మానేరు కింద ఉన్నటువంటి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన మంత్రివర్యులు ఎస్ ఈ గారికి ఫోన్లో సంప్రదించి మల్లన్న సాగర్ నుంచి నీటి విడుదల చేయాలని ఆదేశాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతుల దృష్ట్యా ముందస్తుగా స్పందించి రైతులకు అండగా నిలిచిన సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి గారికి ఉత్తంకుమార్ రెడ్డి గారికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# స్వర్ణగిరిషుడికి ఘనంగా వసంతోత్సవ సేవ...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21**తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవ స్థానంలో శనివారం రోజు ఉదయం 7 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మనీ మాయ శోభిత స్వర్ణ భరణములతో పరిమళ భరిత పుష్పమాలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అష్ట లక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలు అనగా పసుపు సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను నయనానందకరంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చక స్వాములు కర్పూర మంగళ హారతులను సమర్పించారు. ఉదయం 10:30కు శ్రీవారికి పట్టుపితంరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలతో అలంకరించి నిత్య కళ్యాణం మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యుల దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు నేటి సాయంత్రం ఆలయ తిరుమల వీధులలో స్వర్ణగిరీష్యుని ఊరేగించగా స్వర్ణగిరి మాడవీధులు గోవింద నామాలతో మారు మోగాయి. శనివారం సందర్భంగా ఆలయానికే ఆకర్షణీయంగా నిలిచిన జల నారాయణస్వామి వారికి నక్షత్ర మంగళహారతులను ఆలయ అర్చక స్వాములు సమర్పించారు. ఈరోజు శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ



**(మన వార్త ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 21** : ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామములో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో కస్తూరి ఇంద్రసేనారెడ్డి కి చెందిన పశువుల పాక నిర్మాణానికి గ్రామ సర్పంచ్ బాలరాజు నర్సగౌడ్ శనివారం భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడ్డు రాజు పంచాయతీ కార్యదర్శి కృష్ణ మాజీ ఉప సర్పంచ్ కస్తూరి ప్రవీణ్ రెడ్డి వార్డ్ మెంబర్స్ మరుపు బాల్చందర్ రెడ్డి శ్రీనివాస్ కస్తూరి చెంద్రరెడ్డి కస్తూరి రాజకర్ణకర్ రెడ్డి సాగర్ క్రాంతి గరిపల్లి మేడికల్ సంతోష్ అంజి పాల్గొన్నారు

## పరీక్షల సమీపిస్తున్న వేళలో విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలి...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 21 ( మన వార్త ప్రతినిధి)** పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సమయాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని తల్లితండ్రులు తప్పనిసరిగా 10 వ తరగతి విద్యార్థులను పాఠశాలకు హాజరు అయ్యే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఇంటి వద్ద కూడా సాధన కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. చిన్నశంకరంపేట్ మండలం సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, పరిశీలించారు.ఏ ఏ సబ్జెక్టు ను ఏ విధంగా చదవాలో వివరించారు. పలు మోటివేషన్ కథలు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులకు గణితము సామాన్య శాస్త్రము , వివిధ భాష సామర్థ్యాల ను పరిశీలించి,పలు గణిత సమస్యలను పరిష్కరించారు. పరీక్షల సమయంలో సమయాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి జవాబులు కాబట్టి వారి విద్యా ప్రమాణాలపై, ఉపాధ్యాయుల పనితీరుపై, సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో గరిష్ట ఉత్తీర్ణత సాధించడం, గుణాత్మక అభ్యాస ప్రమాణాలు పెంపొందించడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో సమయాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలన్నారు.అందరూ ప్రత్యేక తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా కు మంచి పేరు తేవాలన్నారు.వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాకతీయ వన విహార్ ను సందర్శించిన అల్టిట్యూడ్ విద్యార్థులు




**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 21 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలంలోని అల్టిట్యూడ్ హై స్కూల్ విద్యార్థులు కాకతీయ వనవిహార్‌ను విద్యా విహారంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు విద్యార్థులకు అటవుల ప్రాముఖ్యత, అటవీ సంపద ప్రయోజనాలు మరియు సంరక్షణ అవసరంపై విస్తృతంగా అవగాహన కల్పించారు.సుమారు 89 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న కాకతీయ వనవిహార్‌లో అనేక రకాల ఔషధ మొక్కలు,, విభిన్న జాతుల చెట్లు మరియు విశాలమైన లోటస్ పాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రకృతి మధ్యలో విద్యార్థులు సంచరిస్తూ వృక్షజాలం, పక్షిజాలం, జీవ వైవిధ్యం గురించి తెలుసుకున్నారు. పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు వారికి ఆనందాన్ని కలిగించాయి.సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అటవులు భూమికి ఊపిరితిత్తులవంటివని, అవి ఆక్సిజన్‌ను విడుదల చేసి కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించడం ద్వారా గాలి కాలుష్యాన్ని తగ్గిస్తాయని వివరించారు. అటవులు వర్షపాతం సమతుల్యతకు దోహదపడటమే కాకుండా భూక్షయాన్ని అరికట్టి నేల సారాన్ని కాపాడుతాయని తెలిపారు. అడవులు తగ్గిపోవడం వల్లే వన్యప్రాణులు నివాసాలను కోల్పోయి గ్రామాల వైపు వస్తున్నాయని, కనుమరుగవుతున్న జంతు జాతులను రక్షించడం మనందరి బాధ్యత అని చెప్పారు. ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వనరులను సంరక్షించడం ద్వారా అటవులను కాపాడాలని సూచించారు.పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే పిల్లల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అటవుల వల్ల మనకు వర్షాలు, ఔషధ సంపద, కలప, పండ్లు, తేనె వంటి అనేక సహజ వనరులు లభిస్తాయని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మరింతగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రకృతి పరిరక్షణపై చైతన్యం పొందారు. అటవుల ప్రాధాన్యం గాలి కాలుష్య నియంత్రణ, వర్షపాతం సమతుల్యత, జీవ వైవిధ్య పరిరక్షణ, భూక్షయం నివారణ, వన్యప్రాణుల రక్షణ వంటి అంశాల్లో కీలకమని వివరించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు మమత, స్వప్న, కావ్య, కవిత, అనుష తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన కమలాకర్ రెడ్డి



**కొడిమ్యాల:ఫిబ్రవరి 21 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండలం డబ్బు తిమ్మాయ్యపల్లి కీ చెందిన కొంపెల్లి విజయ రోడ్డు ప్రమాదం లో గాయపడి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందడం జరిగింది. విజయ కుటుంబాన్ని పరామర్శించిన ఏలేటి కమలాకర్ రెడ్డి ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సురకంటి ముత్యం రెడ్డి, మధు, సంజీవ్,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## సిద్దిపేట జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడిగా బాల్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**గజ్వేల్ ఫిబ్రవరి 21 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడిగా ములుగు మండలం క్షీరసాగరం సర్పంచ్ కొన్యాల బాల్ రెడ్డి, గజ్వేల్ నియోజక వర్గం సర్పంచ్ ఫోరం అధ్యక్షులు గా దిలాల్ పూర్ సర్పంచ్ వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గజ్వేల్ లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్ మాట్లాడుతూ సర్పంచుల సమస్యలు పరిష్కారానికి, నిధులు విధులు సంరక్షణ కోసం రాజకీయాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ సంఘం సర్పంచ్ ల సంక్షేమానికి పనిచేస్తుందని పేర్కొన్నారు. 1995 నుంచి ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి వరకు సంఘం అనేక సమస్యల పట్ల స్పందించిందన్నారు, అనంతరం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బాల్ రెడ్డి, నియోజక వర్గం అధ్యక్షుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచుల సంక్షేమానికి రాష్ట్ర సంఘం ఆదేశాలు మేరకు క్రమశిక్షణతో పనిచేస్తూ సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, కౌన్సిలర్స్ నరసింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గూగులోత్ రమేష్, నాయిని సత్యలక్ష్మి యాదగిరి,నక్క సంతోషి రాములు గౌడ్, గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్,నాయకులు సుఖేందర్ రెడ్డి,నాగరాజు నేత,డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు

## సర్పంచులకు రెండవ విడత ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం సంపూర్ణం





**-గ్రామాలలో పారదర్శకతతో మంచి పాలన అందిస్తాము...**
**-వల్భాపూర్ గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేతా శ్రీనివాస్...**

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 21 మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలానికి చెందిన వల్లభాపూర్ గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేతా శ్రీనివాస్ మాట్లాడుతూ..నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలలో పారదర్శకతతో కూడిన సమర్థవంతమైన పాలన అందించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డిఆర్డీవో) మేన శ్రీను సూచించినట్లు తెలిపారు.జిల్లాలోని సర్పంచులకు నిర్వహించిన రెండవ విడత ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం హసన్పర్తిలోని విస్తరణ శిక్షణ కేంద్రంలో ముగిసింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు చురుకుగా పనిచేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలని సూచించారు.పంచాయతీరాజ్ చట్టం పరిధిలో తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామ పన్నుల వసూళు నూరుశాతం జరగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శిక్షణలో పొందిన జ్ఞానాన్ని ఆచరణలో పెట్టి రాబోయే ఐదేళ్లలో గ్రామాలను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని సర్పంచులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పుల్లూరు శ్రీధర్ రావు అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# వేములవాడలో కొలువుదీరిన నూతన మున్సిపల్ పాలకవర్గం

**-బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్..**

**వేములవాడ ఫిబ్రవరి 21 (మన వార్త )**వేములవాడ మున్సిపల్ నూతన చైర్మన్‌గా పుల్కం రాజు, వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత నూతన పాలకవర్గంపై ఉందని అన్నారు. ప్రజలు ఎన్నో ఆశలతో మనకు అధికారాన్ని కట్టబెట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శకమైన, అవినీతి రహిత పాలనను అందించాలని ఆయన సూచించారు. పట్టణ అభివృద్ధిలో ప్రతి వార్డును సమానంగా పరిగణనలోకి తీసుకుని, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, తమను గెలిపించిన వేములవాడ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. విప్ ఆది శ్రీనివాస్ మార్గనిర్దేశనంలో, అందరి సమన్వయంతో వేములవాడను రాష్ట్రంలోనే అత్యుత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 23న కలెక్టరేట్ ముట్టడి భోగి సాయి కుమార్



**గజ్వేల్ ఫిబ్రవరి 21 మన వార్త ప్రతినిధి** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23వ తేదీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్లు సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కార్మిక సంఘం అధ్యక్షుడు భోగి సాయికుమార్, ఉపాధ్యక్షుడు దబ్బెట కనకరాజు తెలిపారు.ప్రతి నెలా 5వ తేదీలోపు వేతనాలు ఇవ్వాలని, పాత బకాయిలు చెల్లించాలని, సబ్బులు, నూనెలు వంటి సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులందరూ ఆ రోజు పనులు బంద్ చేసి, ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ వద్దకు చేరుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## క్రమశిక్షణ,నిబద్ధతతో ప్రజల మన్ననలను పొందేలా పని చేయాలి

**-ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తు నిత్య జీవనంలో వాకింగ్, వ్యాయామం భాగం చేసుకోవాలి:అదనపు ఎస్పీ చంద్రయ్య......**

**రాజన్న సిరిసిల్ల ఫిబ్రవరి 21 (మన వార్త )**శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ అవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్,సివిల్,హోమ్ గార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించడం జరిగింది.పరేడ్ లో భాగంగా సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ లను పరిశీలించిన



అదనపు ఎస్పీ చంద్రయ్య.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.... పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రతిరోజు ఉదయాన్నే కనీసం ఒక అరగంట వ్యాయామం,నడక ఏదో ఒకటి చేయాలని,సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడం మానివేయాలన్నారు.రెగ్యులర్ గా హెల్త్ చెకప్ చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ,యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్ కి ఉపయోగపడుతుందన్నారు.క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీస్ శాఖకి, జిల్లాకి మంచి పేరు తెచ్చేలాగా పని చేయాలని అన్నారు.సిబ్బందికి ఏదైనా సమస్య వుంటే ఎప్పుడైనా తనను కలుసుకొని తమ సమస్యను తెలియజేసుకోవచ్చని అన్నారు.ఈ పరేడ్ లో ఆర్.ఐ లు సి.ఐ లు కృష్ణ, మధుకర్,యాదగిరి, రమేష్,ఎస్.ఐ లు కిరణ్ కుమార్, సాయి కిరణ్, జునైద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన ఖాజాపూర్ తాండ సర్పంచ్ ప్రియా నాయక్...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 21 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకర్పల్లి మండలం ఖాజాపూర్ తాండ సర్పంచ్ ప్రియ నాయక్ తో పాటు ఉపసర్పంచ్ నరేష్ నాయక్ తదితరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వామి నాయక ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారికి మైనంపల్లి హనుమంతరావు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా సర్పంచ్ ప్రియా నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపడుతున్న సంక్షేమ పథకాలు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరచుకోవడం జరుగుతుందని గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రియా బాల్ కిషన్ నాయక్, ఉపసర్పంచ్ నరేష్ నాయక్, వార్డ్ సభ్యులు, ఇస్రా, తావుర్యా, రవి.మెహన్, రాజేష్, తాండ పెద్దమనుషులు.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు స్వామి నాయక్, సంగ్య, మోతిలాల్.శంకర్, ఇర్య, హేమ్ల, మున్య. సూరేష్, శ్రీనివాస్.తావుర్యా, దోల్యి, తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 50వ డివిజన్ కార్పొరేటర్ ని సన్మానించిన అంగన్వాడీ సిబ్బంది



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 21( మనవార్త ప్రతినిధి)**కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ యాభైవ డివిజన్ కార్పొరేటర్ ని అంగనవాడీ టీచర్లు మరియు ఆశా వర్కర్లు ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రాంత అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న కార్పొరేటర్ గారి సేవలను అభినందిస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంగనవాడీ టీచర్లు మాట్లాడుతూ, డివిజన్‌లో పారిశుధ్యం, తాగునీటి సదుపాయం, రహదారుల మరమ్మతులు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆశా వర్కర్లు కూడా ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలకు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు.కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, భవిష్యత్తులో కూడా డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు స్థానిక మహిళలు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నేతల అబద్ధపు ప్రచారాలు :మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కనికరపు రాకేష్



**వేములవాడ ఫిబ్రవరి 21 (మన వార్త )**వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక, ఉనికి కోసం పాకులాడుతున్న బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదమని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తీవ్రంగా ఖండించారు. ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిన ఆ పార్టీ నాయకులు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న రాజకీయం పట్ల ప్రజలు విసుగు చెందారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉన్న నాయకులు, ఏనాడో కాలం చెల్లిన పార్టీలో ఎలా ఉంటారని ప్రశ్నిస్తూ, ప్రజా క్షేత్రంలో ఉండి పని చేయాలనే ఉద్దేశంతోనే ఎందరో నాయకులు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారని, దీన్ని పార్టీ మార్పుగా కాకుండా ప్రజల వైపు వేసిన సామాజిక అడుగుగా చూడాలని రాకేష్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ల చేరికపై ఆ పార్టీ నేతలు చేస్తున్న రాద్ధాంతం వారిలోని ఆత్మన్యూనతా భావానికి, ఓటమి భయానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. దళితుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదని, పదేళ్ల కాలంలో దళితులకు మీరు చేసిందేమిటి? మీరు నిర్మించిన దళిత గడపల నాణ్యత ఎంత? దీనిపై రాజన్న గుడి ముందే బహిరంగ చర్చకు సిద్ధమా? అని ఆయన పత్రిక ప్రకటనలో సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి, ఫోటోలకు ఫోజులిచ్చి మాయమయ్యే నాయకులను వేములవాడ ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని, అందుకే మొన్నటి ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితం చేశారని గుర్తు చేశారు. వేములవాడ గల్లీ గల్లీ తెలిసిన నాయకులం మేము, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములమవుతుంటే.. కనీసం ఇక్కడి వార్డుల పేర్లు కూడా తెలియని వ్యక్తులను తెచ్చి ప్రెస్ మీట్లు పెట్టించడం బీఆర్ఎస్ రాజకీయ ఖాళీతనానికి పరాకాష్ట అని విమర్శించారు. పదేళ్లు నిర్లక్ష్యానికి గురైన రోడ్లు, బ్రిడ్జులు, డ్రైనేజీ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరిస్తోందని, ప్రజల్లో వస్తున్న మార్పే అభివృద్ధికి నిదర్శనమని రాకేష్ పేర్కొన్నారు. ప్రజల కడుపు నిండితే బీఆర్ఎస్ నాయకులకు కడుపులో మంట ఎందుకని, అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే మీకు సరైన బుద్ధి చెబుతారని, మాటలతో రాద్ధాంతాలు చేయడం కాదు.. అభివృద్ధి చేసే దమ్ముంటే నిరూపించుకోవాలని ఆయన సవాల్ విసిరారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత వేగంగా, వేములవాడను ఆదర్శవంతమైన పట్టణంగా మారుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆఫ్‌లైన్ విధానం పునరుద్ధరించాలన్న బీజేపీ



**-యూరియా యాప్‌తో రైతులకు ‘అగ్ని పరీక్ష’?**

**-యూరియా యాప్ వైఫల్యం పై బీజేపీ మండల ఎస్సీ మోర్చ ఆగ్రహం...**

**ఎల్కతుర్తి న్యూస్ 21 మన వార్త ప్రతినిధి** యూరియా సరఫరాలో పారదర్శకత పేరుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ రైతులకు వరంగా కాక భారంగా మారిందని బీజేపీ మండల ఎస్సీ మోర్చ చదిరం రాకేష్ తీవ్రంగా మండిపడ్డారు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆదేశాల మేరకు జరిగిన విలేకరుల సమావేశంలో రాకేష్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, యాప్ అమలులో ఉన్న లోపాలను దాచిపెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేస్తున్నప్పటికీ సరఫరా ఆలస్యమవుతోందని, కొందరు రైతులు పలుమార్లు రైతు వేదికల చుట్టూ తిరగాల్సి వస్తోందని తెలిపారు “యాప్ ప్రచారం గట్టిగా చేస్తున్నారు కానీ రైతులకు యూరియా మాత్రం దొరకడం లేదు” అని విమర్శించారు గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు సర్వర్ డౌన్ అవడం ఓటీపీ రాకపోవడం వంటి కారణాలతో రైతులు రోజులు తరబడి తిరుగుతున్నారని ఆరోపించారు పంటల కీలక దశలో యూరియా కోసం రైతులు రైతు వేదికల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న దృశ్యాలు ఆందోళనకరమని పేర్కొన్నారు“ పంటలేమో ఎండిపోతున్నాయి యాప్ మాత్రం తిరుగుతోంది” మండలంలోని ఒక చిన్న రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ “మూడుసార్లు యాప్ లో నమోదు చేశాం ప్రతి సారి ఏదో లోపం చూపిస్తోంది పంటకు ఇప్పుడే ఎరువు అవసరం ఆలస్యం అయితే నష్టం మాది ” అని వాపోయాడు మరో వృద్ధ రైతు మాట్లాడుతూ “మాకు స్మార్ట్‌ఫోన్ లేదు పిల్లలపై ఆధారపడాల్సి వస్తోంది యాప్ లేకుండా యూరియా ఇవ్వమంటే ఇవ్వడం లేదు” అని తెలిపారు బీజేపీ మండల ఎస్సీ మోర్చ చదిరం రాకేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మరియు చిన్న రైతులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం నేలమీద పరిస్థితులు తెలుసుకోకుండా డిజిటల్ గణాంకాలతో మాయచేస్తోందని ఆరోపించారు కొరత లేదంటే క్యూలు ఎందుకు? “రాష్ట్రంలో యూరియా కొరత లేదని చెబుతున్నారు అయితే రైతు వేదికల వద్ద కనిపిస్తున్న క్యూలు ఏంటి? సర్వర్ సమస్యలే అయితే వెంటనే పరిష్కారం ఎందుకు చూపడం లేదు?” అని ప్రశ్నించారు బ్లాక్ మార్కెటింగ్ అరికట్టాలనే పేరుతో రైతులపై అదనపు భారం మోపడం సరికాదని యాప్‌లో లోపాలు సరిచేసే వరకు యాఫ్ లైన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు

## వటపత్రసాయి అవతారంలో దర్శనమిచ్చిన లక్ష్మీ నరసింహుడు...



**-హంస వాహనంపై ఊరేగిన నరసింహస్వామి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21** తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నిత్యారాధనల అనంతరం ఉదయం శ్రీ స్వామివారిని వటపత్ర సాయి అలంకరణ సేవలో అలంకరించి భక్తుల దర్శనార్థం తిరువీధులలో ఊరేగింపు వేడుకను నిర్వహించిన ఆలయ అధికారులు. ఈ వేడుకలకు శ్రీ పంచారాత్రగమ శాస్త్రాను సారంగా ఆలయ ప్రధాన అర్చకులు , ఉప ప్రధాన అర్చకులు , యజ్ఞా చార్యులు , వేద పండితులు , అర్చక బృందం పారాయణికులు అందరూ కలిసి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ కార్య నిర్వాహణాధికారి జె. భవాని శంకర్ , ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహ మూర్తి , జిల్లా కలెక్టర్ హనుమంత రావు , యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ , ఉప కార్య నిర్వాహణాధికారి , సహాయ కార్యనిర్వాహణాధికారులు , పర్యవేక్షకులు , ఉద్యోగ సిబ్బంది భక్తులు పాల్గొని లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు.వటపత్రసాయి అలంకార సేవా విశిష్టత... భగవానుడి సృష్టి ప్రారంభ దశలో సమస్త విశ్వములను బ్రహ్మాండములు , లోకములు , జలముతో నిండి ఉండగా ఆ జలముపై భగవానుడు ఒక మర్రి ఆకుపై పవళించి తన నీలా విలాసమును ప్రకటించుచు అరవిందము వంటి చేతితో పాదార విందములను ముఖార విందములో నిలుపుదల చేసి తన కడుపులో గల 14 లోకములకు సమస్త ప్రాణములకు ప్రకృతికి అమృతమును అందించి వాటిని సంరక్షించిన తీరు ఈ వటపత్రసాయి అలంకారంలో దర్శించుకోవచ్చును. సాయంత్రం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం రాత్రి స్వామి వారిని హంస వాహన సేవలు అలంకరించి తీరు మాడ వీధులలో ఊరేగింపు సేవను నిర్వహించారు. ఈ వేడుకలను ఆలయ ప్రధాన అర్చకులు , ఉప ప్రధాన అర్చకులు , యజ్ఞాచార్యులు , వేద పండితులు , అర్చక బృందం , పారాయణికులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు ఉద్యోగ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హంస వాహన సేవ ప్రత్యేకత... భగవానుడి అనేక అవతారములలో పేరు ఎన్నికైనది హంస అవతారం. హంస జ్ఞానానికి ప్రతీక బ్రహ్మదేవుడికి వేదములను ఉపదేశం చేసి భగవానుడు తన దివ్య అనుగ్రహమును హంస రూపంలో అనుగ్రహించిన తీరు ఈ అవతారంలోని అత్యంత ప్రత్యేకత. హంస నీటిని పాలను ఎలా వేరు చేసి చూపగలదో అలాగే భగవానుడు ఉపదేశం కూడా మనసులో మంచిని పెంచి ధార్మికతలో మనల్ని నడిపించి మనలోని అజ్ఞానంను తొలగించి జ్ఞానమును కలిగించే వైనం ఈ సేవలో దర్శించవచ్చును.

## మానవత్వం చూపిన కిష్టారెడ్డిపేట గ్రామస్తులు...



**-దహన సంస్కారాలకు 52వేల ఆర్థిక సాయం...**

**పెబ్బేరు.ఫిబ్రవరి21(మన వార్త ప్రతినిధి)**అనారోగ్యంతో భార్య చనిపోతే దహన సంస్కారాలకు డబ్బులేక ఓ కంసాలి గ్రామస్థులను వేడుకోగా వారు మానవత్వంతో ఆర్థిక సహకారం అందించి తోడుగా నిలిచిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలోని చెలిమిల్ల కిష్టారెడ్డిపేటలో జరిగింది. అసలే ఆర్థికంగా చిక్కిపోయి ఉన్న కంసాలి విష్ణు మూర్తి భార్య కంసాలి సుగునమ్మ అనారోగ్యంతో ఉండటంతో ఆమె హాస్పిటల్ ఖర్చులకు ఉన్నదంతా అయిపోగా ఆమె చనిపోయిన సమయంలో డబ్బులు లేక గ్రామస్థులను వేడుకున్నారు.దీంతో చలించిన చెలిమిల్ల కిష్టారెడ్డిపేట ప్రజలు మానవత్వంతో తమకు తోచినంత సహాయం చేసి రూ.52000 పోగు చేసి దహన సంస్కారాలకు వితరణ చేశారు. దీంతో ఆ బాధితుడు బరువెక్కిన హృదయంతో అందరికీ కృతజ్ఞతలు తెలిపిన ఈ ఘటన అందరినీ కంట నీరు పెట్టించింది.

## భూలక్ష్మి మహాలక్ష్మి దేవతలను దర్శించుకున్న చైర్మెన్..



**జమ్మికుంట, ఫిబ్రవరి 21( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ పరిధి మోత్కులగూడెం లోని భూలక్ష్మి మహాలక్ష్మి దేవతలను మున్సిపల్ నూతన చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) దర్శించుకున్నారు. వార్డు ప్రజలు,నాయకులు,యువకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి రాము, విష్ణు, తిరుపతి మరియు బిట్ల తిరుపతి,కుమార్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా పట్టణంలోని 4వ వార్డు, 20వ వార్డు లో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ మొహమ్మద్ తో కలిసి వార్డులను సందర్శించారు. వార్డులలో ప్రజలు రోడ్డు, డ్రైన్ గురించి సమస్యల తెలుపగా సానుకూలంగా స్పందించి, సమస్యలు త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. కౌన్సిలర్ పోల్నెని అజయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాగిజావ తాగిన ఆరుగురు విద్యార్థులకు అస్వస్థత...



**రామయంపేట ఫిబ్రవరి 21 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం రాగిజావ తాగిన ఆర్ వి విద్యార్థులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు, రాగిజావలో పురుగులు రావడంతో జావ తాగిన ఆరుగురు విద్యార్థులు వాంతులు చేసుకున్నారు దీంతో స్పందించిన ఉపాధ్యాయులు విద్యార్థులను ఆస్పత్రిలో వైద్యం చేయించి పంపించారు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే రాగిజావల పురుగులు వచ్చినట్టు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, అస్వస్థతకు గురైన విద్యార్థులలో విష్ణు విజయ్ ప్రభాస్ చరణ్ సిద్దు అనే ఐదుగురు విద్యార్థులు ఆరవ తరగతి చెందినవారు కాగా, ఏడవ తరగతి చెందిన అరవింద్ అనే విద్యార్థి అస్వస్థతకు గురయ్యారు ప్రస్తుతం విద్యార్థులంతా సురక్షితంగాక్షేమంగా ఉన్నారని తహసిల్దార్ రజనీకుమారి తెలిపారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం..




**కరీంనగర్,ఫిబ్రవరి21(మన వార్త ప్రతినిధి);** సెంట్ ఆల్ఫోన్స్ ఫాదర్ టీ . సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్కూలు స్థాపించిన సంవత్సరం 1989 బ్యాచ్ నుండి 2026 బ్యాచ్ వరకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల సమ్మేళ కార్యక్రమంలో 1989 నుండి 2026 వరకు చదువుకున్న విద్యార్థులు పాల్గొని తమ స్కూల్లో గడిచిన పాత జ్ఞాపకాలను అందరితో పంచుకొని ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం 1993 – 1994 బ్యాచ్ కు చెందిన 71 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి స్కూల్ పేరును రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించామని గర్వంగా చెప్పారు. అనంతరం ఫాదర్ టి సంతోష్ కుమార్ పూర్వ విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. ఫాదర్ టి సంతోష్ కుమార్ ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , డాక్టర్ రాజేంద్రప్రసాద్ , పెద్ది మల్లికార్జున్ , కృష్ణ ప్రసాద్ రాజు , పూర్ణచందర్ , ఈగ సంతోష్ , ఎస్ ఎస్ అరుణ్ కుమార్, డాక్టర్ అనిల్ కుమార్ , సుమన్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌపాల్ రూట్ ఔట్ పోగ్రామ్




**వాజేడు పిబ్రవరి 21మనవార్త** మండల కేంద్రంలో వాజేడు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఒద్దుల శ్రీనివాస్,కౌపాల్ రూట్ ఔట్ పోగ్రామ్ అధికారిని దిబ్యారావు మండలంలో కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలతో సమావేశం నిర్వహించారు.కౌపాల్ రూట్ ఔట్ అధికారిని దిబ్యారావు మాట్లాడుతూ మహిళలతో మాట్లాడుతూ హస్తకళ నైపుణ్యం చేతి వృత్తులు నేర్పిస్తామని బుట్టలు,ఇప్పపువ్వు లడ్డు, బొమ్మలు, పువ్వులు పలు రకాలగా నేర్పిస్తామని,నేర్చుతున్న రోజులలో రోజుకు 300 రూపాయల పారితోశకం బ్యాంకు ఖాతాలో జామచేస్తామని,తయారు చేయడం నేర్చుకున్నక ఐడెంటి కార్డు ఇస్తామని అన్నారు.తయారు చేసిన వస్తువులను ఎక్కడైనా అమ్ముకొనేలా స్టాల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ఖాజాపూర్ సర్పంచ్ బాలస్వామి కాంగ్రెస్లో చేరిక...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 21 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలో బీఆర్ఎస్ కు షాక్ మీద షాక్ తగులుతుంది, ఖాజాపూర్ సర్పంచ్ మన్నే బాలస్వామి తోపాటు సుమారు 80 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు భారతీయ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా సర్పంచ్ బాల స్వామి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ తోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ చేస్తున్న అభివృద్ధిని చూసే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని ఆయన తెలిపారు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పార్టీ ఏ పిలుపునిచ్చిన పార్టీ పిలుపుమేరకు పని చేస్తానని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాలస్వామి తో పాటు ఉపసర్పంచ్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట బాలికల పాఠశాలకు ప్రథమ స్థానం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 21( మన వార్త ప్రతినిధి):**అమెరికన్ ఇండియా ఫౌండేషన్ (AIF) ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెల్పూర్ లో నిర్వహించిన వార్షిక లాభాల పంపిణీ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్రమం ఆధారంగా విద్యార్థులచే రూపొందించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో జమ్మికుంట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు సోహిత, అభినయ, హాస్రిత, రహమాన్ మరియు ఆకాష్‌ల బృందం ప్రథమ బహుమతిని సాధించి ప్రతిభ చాటారు. ఆర్థిక అవగాహన అంశాలను సృజనాత్మకంగా, స్పష్టంగా వివరించినందుకు వారికి ఈ గౌరవం లభించింది.విజేత విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్ అభినందించి, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆర్థిక జ్ఞానం, బాధ్యతాభావం పెంపొందించడంలో కీలకమని పేర్కొన్నారు. ఏ ఐ ఎఫ్ ఇన్‌స్ట్రక్టర్ సాయి నీలిమ మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల కృషిని ప్రశంసించారు.

### గజ్వేల్ నియోజక వర్గం సర్పంచ్ ఫోరం అధ్యక్షులు గా వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక



**గజ్వేల్ ఫిబ్రవరి 21 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా దిలాల్ పూర్ సర్పంచ్ వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శనివారం గజ్వేల్ లో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ గ్రామపంచాయతీలు అభివృద్ధికి సర్పంచుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు, ప్రభుత్వం నుంచి గ్రామాలకు రావలసిన నిధులు పెండింగ్ బిల్లుల విషయంలో ఫోరం తరపున పోరాడి బిల్లులు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు

## షాపు యజమాలతో ఆటో డ్రైవర్ దౌర్జన్యం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 21( మన వార్త ప్రతినిధి):**పట్టణంలోని బస్టాండ్ ఎదురు సమీపంలోని వ్యాపారస్తులతో ఆటో డ్రైవర్ దురుష ప్రవర్తన.దుకాణాల ముందు ఆటోలు ఇష్టానుసారంగా షాపులకు అడ్డంగా పార్కింగ్ చేస్తున్నారు.షాపుల ముందు ఆటోలు తీయమంటే దిక్కున్నచోట చెప్పుకోమని దుర్భాషలాడుతూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని దుకాణం యజమానులు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆటోల ఇష్టానుసారంగా దుకాణాలకు అడ్డంగా పార్కింగ్ చేయడంతో వ్యాపారాలు కొనసాగడంలేదని, దుకాణాలకు కొనుగోలుదారులు రావడంలేదని,వ్యాపారాలు సజావుగా జరగక, అద్దెలు కట్టలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ట్రాఫిక్ కు కూడా తీవ్ర అంతరాయం కలుగుతుందని,ఆర్టీసీ బస్సులు బస్టాండ్ లోకి వెళ్ళాలన్నా,బయటకి వెళ్ళాలన్నా ఇబ్బందులు తలెత్తుతున్నాయి.మున్సిపల్ అధికారులు స్పందించాలని,అలాగే పోలిస్ అధికారులు ట్రాఫిక్ పోలిస్ ను నియమించి కోరుతున్నారు.

# హస్మత్‌పేట్‌లో వరుస విషాదాలు

**–గృహిణి, యువకుడు ఆత్మహత్యలు రెండు కేసులు నమోదు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 21 మన వార్త :**అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హస్మత్‌పేట్ ప్రాంతంలో రెండు వేర్వేరు చోట్ల ఆత్మహత్య ఘటనలు చోటుచేసుకోవడం కలకలం రేపింది. పోలీసులు రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇంటి యజమాని వేధింపుల ఆరోపణలు గృహిణి మృతి మాల బస్తీ, హస్మత్‌పేట్ నివాసి షేక్ సాబేర్ (46) ఫిర్యాదు మేరకు ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆయన పూల వ్యాపారం చేస్తూ కుటుంబంతో కలిసి గత 21 సంవత్సరాలుగా అబ్రహార్ మసీదు సమీపంలో నివసిస్తున్నారు. ఇటీవల రెండు రోజుల క్రితం కొత్త ఇంటికి మారారు.ఫిబ్రవరి 20న మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో ఆయన భార్య తబస్సుమ్ (42) పాత ఇంటికి వెళ్లి మిగిలిన వస్తువులు సర్దుబాటు చేస్తుండగా, 3.30 గంటల సమయంలో భర్తకు వాట్సాప్ వాయిస్ మెసేజ్ పంపినట్లు సమాచారం. ఆ సందేశంలో ఇంటి యజమాని మోటార్ పాడైందని, అడ్వాన్స్ డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని పేర్కొంది. భర్త ఇంట్లో లేని సమయంలో అనుమతి లేకుండా ఇంట్లోకి వచ్చేవారని కూడా ఆమె తెలిపినట్లు ఫిర్యాదులో ఉంది.ఈ వేధింపులు తట్టుకోలేక సాయంత్రం 5.30 గంటల సమయంలో పాత అద్దె ఇంటి కిచెన్ గదిలో ఇనుప పైపుకు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది చేరుకుని పరిశీలించగా ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మద్యం వ్యసనం తో యువకుడు ఆత్మహత్య ఇంకో ఘటనలో హరిజన్ బస్తీ, హస్మత్‌పేట్‌కు చెందిన ముద్దంగుల బాలు (33) అనే యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు ఆయన తల్లి ముద్దంగుల యెల్లమ్మ (57) పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాలు గతంలో డ్రైవర్‌గా పనిచేసేవాడు. అయితే గత రెండు సంవత్సరాలు గా నిరుద్యోగిగా ఉండి మద్యం వ్యసనానికి లోనైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఫిబ్రవరి 20న సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో మద్యం కోసం డబ్బులు ఇవ్వాలని భార్యను డిమాండ్ చేయగా, పని ముగించుకుని వచ్చాక ఇస్తానని చెప్పడంతో ఇంట్లో గొడవ జరిగింది. అనంతరం బాలు తల్లిని బయటకు పంపించి తలుపు లోపల నుంచి వేసుకున్నాడు. సుమారు 6 గంటల సమయంలో స్పందన లేకపోవడంతో పొరుగువారి సహాయంతో తలుపు పగులగొట్టి లోపలికి వెళ్లగా, కిచెన్ గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే అతన్ని దింపి బోవెన్‌పల్లి లోని రమ్య హాస్పిటల్ కు తరలించగా, వైద్యులు మృతి చెందినట్లు ప్రకటించారు.ఈ రెండు ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేసి పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# గజ్వేల్ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి



**– మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు...**

**గజ్వేల్, ఫిబ్రవరి 21 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్కర్ పద్మాబాయి నర్సింగ్ రావు మరియు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు శనివారం హైదరాబాద్‌లో పార్టీ ముఖ్య నేతలు తన్నీరు హరీష్ రావు మాజీ మంత్రి, శాసనసభ పక్ష ఉపనేత, కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక శాసనసభ్యులు, వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో నేతలు నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ మరియు కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. గజ్వేల్ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని హరీష్ రావు సూచించారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని కొనసాగిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని వారు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బిజినెస్ సిమ్ములేషన్ లో చాణక్య విద్యార్థులు ప్రతిభ..





**జమ్మికుంట, ఫిబ్రవరి 21( మన వార్త ప్రతినిధి):**స్థానిక జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల విద్యార్థులు అల్ ఇండియా మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అశోక బిజినెస్ స్కూల్ హైదరాబాద్ వారు నిర్వహించిన నేషనల్ లెవెల్ ఈవెంట్ చాణక్య SMG 2K26 బిజినెస్ సిమ్ములేషన్ లో చక్కటి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ ఈవెంట్లో B.Com(CA) మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జీ. రుచిత,బీ దివ్య, సమీత, తన్మయి పాల్గొన్నారు. ప్రిన్సిపల్ వంశీకృష్ణ మాట్లాడుతూ డిగ్రీ స్థాయిలో ఉత్తమ విద్యతో పాటు విద్యార్థుల యొక్క సృజనాత్మక పెరుగుదల కోసం నేషనల్ లెవెల్ ఈవెంట్స్ లో పాల్గొనడానికి ప్రోత్సహిస్తున్న ఏకైక డిగ్రీ కళాశాలగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్,విజేందర్రెడ్డి, చిరంజీవి, శివ, కళాశాల ప్రిన్సిపల్ వి వంశీకృష్ణ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# చైర్మెన్ కు ఘన సన్మానాలు..



**జమ్మికుంట, ఫిబ్రవరి 21( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ నూతన చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ను పెద్దకోమటిపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ సప్పిడి ఇంద్రజ రామస్వామి ఉపసర్పంచ్ గడ్డం రమేష్ వార్డు సభ్యులు మరియు గడ్డం దీక్షిత్, రమేష్, రాజు, కాంత్, శ్రీను, తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.అదేవిధంగా పట్టణంలోని పలువురు చైర్మెన్ ను సాధారణంగా ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే హమాలీ సంఘం నాయకులు వారి సమస్యలు చైర్మన్ వివరించగా సానుకూలంగా స్పందించి త్వరగా వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం రమేష్ , దిడ్డి రాము, గడ్డం దీక్షిత్ హమాలీ సంఘం అధ్యక్షులు జక్కుల రమేశ్,మల్లేష్, కుమార్,సుభాష్,పోచయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధి సంక్షేమమే నా లక్ష్యం..



**–వార్డు కౌన్సిలర్ సురేష్...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 21( మన వార్త ప్రతినిధి):**నూతనంగా ఎన్నికైన 8వ వార్డు కౌన్సిలర్ కొలుగూరి సురేష్ శనివారం వార్డు లో సందర్శించి మురికి కాలువలో పేరుకు పోయిన చెత్తను దగ్గరుండి మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు అభివృద్ధి సంక్షేమమే తన లక్ష్యం అని చెప్పారు.ఇంటీలోని తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ చెత్త సేకరణ వాహనానికి అందించాలని వార్డు ప్రజలను కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని చెప్పారు.ప్రజా సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని వార్డు ప్రజలకు తెలిపారు.

## మద్యం కోసం డబ్బులివ్వలేదని తండ్రిని హతమార్చిన కుమారుడు అరెస్ట్...

**-రెండేళ్లుగా పరారీలో ఉన్న నిందితుడు...**

**-విజయవాడలో నిందితుడిని పట్టుకొని రిమైండ్ కి తరలించిన చేగుంట పోలీసులు ...**

**చేగుంట ఫిబ్రవరి 21( మన వార్త ప్రతినిధి)** మద్యానికి బానిసైన కుమారుడు డబ్బుల కోసం తండ్రితో గొడవపడి ఇటుకతో కొట్టి తీవ్రంగా గాయపరిచి చికిత్స పొందుతూ మృతి చెందడానికి కారణమై రెండేళ్లుగా




పరారీలో ఉన్న నిందితుడిని శనివారం చేగుంట పోలీసులు విజయవాడలో పట్టుకుని రిమాండ్‌కు తరలించారు.రామాయంపేట సిఐ వెంకట రాజా గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చేగుంట మండలం జైత్రం తండాకు చెందిన జాట్రోత్ నామా నాయక్‌కు ముగ్గురు కొడుకులు, ఒక కూతురు సంతానం ఉన్నారు.మృతుడి పేరుపై 5.10 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. పెద్ద కొడుకు జాట్రోత్ లక్ష్మణ్, చిన్న కొడుకు జాట్రోత్ రమేష్‌లు తమ వాటా భూమిని ఇప్పటికే అమ్ముకున్నారు. మధ్య కొడుకు జాట్రోత్ రాజేందర్ మద్యానికి బానిసై తన వాటా భూమిని అమ్మాలని పలుమార్లు తండ్రిని కోరగా అతడు అంగీకరించలేదు. ఈ విషయమై తండ్రి కొడుకుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి.అక్టోబర్ 27 ,2024 రోజు రాత్రి 10:30 గంటల సమయంలో రాజేందర్ తన తండ్రి నివసిస్తున్న ఇంటికి వెళ్లి మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వాలని గొడవకు దిగాడు. వాగ్వాదం తీవ్రరూపం దాల్చడంతో ఇటుకతో తండ్రి తలపై బలంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడిన నామా నాయక్ కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు అతడిని మెరుగైన చికిత్స కోసం గాంధీ హాస్పిటల్ కు తరలించగా అక్కడే చికిత్స పొందుతూ నవంబర్ 3, 2024 రోజున మృతి చెందాడు.ఘటన అనంతరం నిందితుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడకు పారిపోయి కనక దుర్గ ఆలయం వద్ద ఉన్న అన్నదాన సత్రంలో పని చేస్తూ దాగి ఉంటున్నాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి శనివారం ఉదయం సుమారు 6 గంటలకు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు.నిందితుడు జాట్రోత్ రాజేందర్‌ను అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సిఐ వెంకట రాజా గౌడ్ తెలిపారు.

## పోస్టాఫీసు పేరుతో మోసపూరిత సందేశాలు..




**హైదరాబాద్** డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో పోస్టాఫీసు పేరుతో వస్తున్న మోసపూరిత సందేశాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా పోస్టాఫీసు పేరును ఉపయోగిస్తూ మోసగాళ్లు అమాయకులను మభ్యపెడుతున్నారు. మీ పార్శిల్ గిడ్డంగికి చేరిందని, కానీ చిరునామా పూర్తి కాకపోవడంతో పంపిణీ సాధ్యంకాలేదని పేర్కొంటూ సందేశం పంపిస్తున్నారు. అందులో ఒక అనుమానాస్పద జాలతంతు చిరునామా జతచేసి 48 గంటల్లోపు వివరాలు సవరించకపోతే పార్శిల్ వెనక్కి పంపిస్తామని హెచ్చరిస్తున్నారు. ఆ జాలతంతు చిరునామాను నొక్కిన వెంటనే వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం దొంగిలించబడే ప్రమాదం ఉంది.ప్రభుత్వ వాస్తవ నిర్ధారణ విభాగమైన పోస్టాఫీసు ఎటువంటి జాలతంతు చిరునామాలతో కూడిన సందేశాలు పంపదని స్పష్టం చేసింది. అలాంటి సందేశాలన్నీ పూర్తిగా నకిలీవని పేర్కొంది. కాబట్టి తెలియని జాలతంతు చిరునామాలను నొక్కకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఇదే సమయంలో భారత టెలికాం నియంత్రణ సంస్థ అయిన మోసపూరిత సందేశాలను అరికట్టేందుకు కఠిన నియమాలను అమలు చేసింది. ధృవీకరించిన పంపినవారి నుండి వచ్చే సందేశాలకు ప్రత్యేక గుర్తింపు చిహ్నాలు ఉండే విధంగా వ్యవస్థను రూపొందించింది. ప్రభుత్వ విభాగాల నుండి వచ్చే సందేశాలకు ప్రత్యేక గుర్తు ఉండటం వల్ల అసలైనదా కాదా అనే విషయం సులభంగా గుర్తించవచ్చు. ఈ గుర్తింపు లేకపోతే ఆ సందేశాన్ని అనుమానాస్పదంగా పరిగణించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.అనుమానాస్పద సంక్షిప్త సందేశాలు, దూరవాణి సందేశాలు లేదా ఇతర అనుమానాస్పద జాలతంతు చిరునామాలను నొక్కకుండా ఉండటం అత్యంత ముఖ్యమని అధికారులు హెచ్చరిస్తున్నారు. తెలియని సంఖ్యల నుండి వచ్చే కాల్‌లను పట్టించుకోకుండా, మోసపూరిత ఘటనలను అధికారిక వేదికలలో ఫిర్యాదు చేయడం ద్వారా ప్రజలు తమను తాము రక్షించుకోవచ్చని సైబర్ భద్రతా నిపుణులు సూచిస్తున్నారు.

## మళ్లీ ఎగబాకిన పసిడి ధరలు..



**హైదరాబాద్** దేశంలో పసిడి ధరలు మరోసారి పెరిగాయి. వారం మధ్యలో తగ్గుముఖం పట్టిన ధరలు శనివారం ఉదయం మళ్లీ పైకెగసాయి. తెలుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన పసిడి 10 గ్రాముల ధర ₹1,57,380కు చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర ₹1,44,260గా నమోదైంది. రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర ₹1,57,520గా ఉండగా, ముంబైలో ₹1,57,370, చెన్నైలో ₹1,57,300గా నమోదైంది. శుక్రవారంతో పోలిస్తే 24 క్యారెట్లపై ₹880, 22 క్యారెట్లపై ₹800 మేర పెరుగుదల కనిపించింది. అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు, విదేశీ ద్రవ్య మారక విలువల్లో మార్పులు, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు పసిడి ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. సురక్షిత పెట్టుబడిగా పసిడిని భావిస్తూ పెట్టుబడిదారులు కొనుగోళ్లను పెంచడం వల్ల ధరలు మరింత ఎగబాకుతున్నాయని ఆర్థిక వర్గాలు వివరిస్తున్నాయి. పెళ్లిళ్ల కాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఈ ధరల పెరుగుదల సాధారణ వినియోగదారులపై అదనపు భారం మోపనుందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఏఐ స్టార్టప్ ఆంత్రోపిక్ సంచలన ప్రకటన..




**హైదరాబాద్** అగ్రరాజ్యం అమెరికాకు చెందిన కృత్రిమ మేధ సంస్థ ఆంత్రోపిక్ మరోసారి సంచలన ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్లను కుదిపేసింది. సామాజిక మాధ్యమాల వేదికగా సంస్థ విడుదల చేసిన తాజా ప్రకటనతో సైబర్ భద్రతా రంగానికి చెందిన సంస్థల షేర్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. కొత్తగా ప్రవేశపెట్టిన 'క్లాడ్ కోడ్ భద్రత' సౌకర్యం ద్వారా సాఫ్ట్‌వేర్ మూలకోడ్‌ను పూర్తిగా పరిశీలించి అందులోని లోపాలను గుర్తించి, వాటి పరిష్కారాలకు మార్గాలను సూచించగల సామర్థ్యం ఈ వ్యవస్థకు ఉందని సంస్థ వెల్లడించింది. కోడ్ తయారీ దశలోనే భద్రతా లోపాలను గుర్తించి సరిచేసుకునే వీలు కలగడం వల్ల సంప్రదాయ భద్రతా పద్ధతులకు ఇది పెద్ద సవాలుగా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.సాధారణంగా గుర్తించలేని లోపాలను కూడా కృత్రిమ మేధ ఆధారిత విధానం గుర్తించగలదని సంస్థ పేర్కొనడంతో మదుపరుల్లో ఆందోళన నెలకొంది. అమెరికా స్టాక్ మార్కెట్‌లో సైబర్ భద్రతా రంగానికి చెందిన పలు కంపెనీల షేర్లు ఐదు శాతం నుంచి తొమ్మిది శాతం వరకు పడిపోయాయి. ముఖ్యంగా  వంటి సాఫ్ట్‌వేర్ సంస్థల షేర్లలో స్పష్టమైన పతనం నమోదైంది. అలాగే  విలువ కూడా గణనీయంగా తగ్గింది. ఈ పరిణామాల ప్రభావంతో మదుపర్ల సంపద బిలియన్ల డాలర్ల మేర క్షీణించిందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కృత్రిమ మేధ రంగంలో వేగంగా మారుతున్న సాంకేతిక పరిణామాలు సాంప్రదాయ భద్రతా రంగానికి ఎంతటి సవాళ్లు విసురుతున్నాయో ఈ సంఘటన స్పష్టంగా చూపించిందని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

## అనుపమ ధృవ్ మధ్య ప్రేమలో నిజమెంత?..




**చెన్నై** మలయాళ చిత్రసీమ నుంచి వచ్చిన యువ నటి అనుపమ పరమేశ్వరన్ తెలుగు, తమిళ భాషల్లో వరుస అవకాశాలు అందుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న సంగతి తెలిసిందే. వాణిజ్య పరంగా భారీ విజయాలు లేకపోయినా, పెద్దతరహా హీరోల సరసన సినిమాలు చేయకపోయినా కథా ప్రాధాన్యత ఉన్న చిన్న, మధ్యస్థాయి చిత్రాలతో ఆమె నిరంతరం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఒకప్పుడు సంప్రదాయబద్ధమైన పాత్రల్లో మాత్రమే కనిపించిన అనుపమ, ఇటీవల కథా అవసరాల మేరకు ప్రేమకథా సన్నివేశాలు, సన్నిహిత భావోద్వేగ దృశ్యాలు ఉన్న పాత్రలను కూడా స్వీకరిస్తుండటంతో ఆమె తన తెరపైన ప్రతిఛాయిని మార్చుకుంటోందన్న చర్చలు సినీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. నటిగా విభిన్న కోణాలను అన్వేషించాలనే ఉద్దేశంతోనే ఈ మార్పు అంటూ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ఆమె నటించిన తమిళ చిత్రం బైసన్ విడుదలకు ముందే ఆసక్తికరమైన ప్రచారం మొదలైంది. ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించిన ధృవ్ విక్రమ్ తో అనుపమకు సన్నిహిత స్నేహం ఉందని, అది ప్రేమగా మారిందనే ఊహాగానాలు సామాజిక మాధ్యమాల్లో విస్తరించాయి. సినిమాలో వీరిద్దరి మధ్య రసాయనం బాగా కుదిరిందని, రొమాంటిక్ సన్నివేశాలు సహజంగా అనిపించాయని సినీ విశ్లేషకులు వ్యాఖ్యానించడం ఈ ప్రచారాలకు మరింత ఊతమిచ్చింది. ధృవ్ ప్రముఖ నటుడు విక్రమ్ కుమారుడు కావడం కూడా ఈ వార్తలకు మరింత ప్రాధాన్యత తెచ్చింది. సినిమా ప్రచార కార్యక్రమాల్లో, పబ్లిక్ వేదికలపై వీరిద్దరూ కలిసి కనిపించడం, ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించడం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఒక వేడుకలో వేదికపైనే ధృవ్‌కు అనుపమ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం, ఆ సందర్భంలో ఆమె మొహమాటపడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా పంచుకోబడ్డాయి. మరో కార్యక్రమంలో కలిసి దిగిన స్వీయచిత్రాలు కూడా చర్చనీయాంశమయ్యాయి. ఒక ఇంటర్వ్యూలో అర్ధరాత్రి ఫోన్ చేయాల్సి వస్తే ఎవరికి చేస్తారని అడిగిన ప్రశ్నకు అనుపమ ధృవ్ పేరు చెప్పడం అభిమానుల్లో కొత్త సందేహాలకు దారితీసింది. ప్రస్తుతం అనుపమ వయస్సు ముప్పై సంవత్సరాలు కాగా ధృవ్ ఇరవై ఎనిమిదేళ్ల వయస్సులో ఉన్నాడు. వయస్సులో రెండేళ్ల తేడా ఉన్నప్పటికీ ఈ ఇద్దరి మధ్య ప్రేమ ఉందా లేక స్నేహమేనా అన్న ప్రశ్నకు మాత్రం స్పష్టత రాలేదు. ఈ ప్రచారాలపై ఇప్పటివరకు అనుపమ గానీ ధృవ్ గానీ అధికారికంగా స్పందించలేదు. దీంతో అభిమానులు, సినీ వర్గాలు ఊహాగానాలకే పరిమితమవుతున్నాయి. నిజంగా ప్రేమ సంబంధమా, లేక సహనటుల మధ్య సహజమైన స్నేహమేనా అన్నది వారి నుంచే స్పష్టత రావాల్సి ఉంది. అప్పటివరకు ఈ డేటింగ్ ప్రచారాలు సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగానే కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఒకే కథతో వచ్చిన బాలయ్య, వెంకీ బాక్సాఫీస్ క్లాష్‌లో గెలిచిందెవరు..!




**హైదరాబాద్** తెలుగు సినిమా చరిత్రలో బాక్సాఫీస్ వద్ద ఎన్నో ఆసక్తికరమైన పోటీలు జరిగినప్పటికీ, ఒకే కథా నేపథ్యంతో తెరకెక్కిన రెండు సినిమాలు ఒకే రోజు ప్రేక్షకుల ముందుకు రావడం మాత్రం అరుదైన సంఘటనగా నిలిచింది. 1989లో అలా జరిగిన బాలకృష్ణ వెంకటేష్ పోటీ అప్పట్లో పరిశ్రమలోనే కాకుండా అభిమానుల్లో కూడా పెద్ద చర్చకు దారి తీసింది. మాస్ చిత్రాలకు ప్రతీకగా నిలిచిన నందమూరి బాలకృష్ణ ఒక వైపు, కుటుంబ కథా చిత్రాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన వెంకటేష్ మరోవైపు ఒకేసారి థియేటర్లలో నిలవడం ఆసక్తిని రేకెత్తించింది. ఇద్దరి మధ్య వ్యక్తిగతంగా స్నేహం ఉన్నప్పటికీ, తెరపై పోటీ మాత్రం అభిమానుల్లో ఉత్కంఠను పెంచింది. 1989 జూన్ 29న బాలకృష్ణ హీరోగా నటించిన అశోక చక్రవర్తి విడుదలైంది. అదే రోజు వెంకటేష్ ప్రధాన పాత్రలో నటించిన ధ్రువ నక్షత్రం కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలకు ముందు ఈ రెండు చిత్రాలపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కానీ సినిమాలు విడుదలైన తర్వాత ప్రేక్షకులు ఆశ్చర్యపోయారు. కారణం రెండు సినిమాల ప్రధాన కథాంశం దాదాపు ఒకటే కావడం. ఈ రెండు చిత్రాలు మలయాళంలో ప్రముఖ నటుడు మోహన్‌లాల్ నటించిన ఆర్యన్ చిత్రాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించబడ్డాయి. 'అశోక చక్రవర్తి' అధికారిక పునర్నిర్మాణంగా తెరకెక్కగా, 'ధ్రువ నక్షత్రం' అదే కథా స్ఫూర్తితో స్వల్ప మార్పులతో రూపొందించబడింది. ఒక సాధారణ యువకుడు తాను చేయని నేరానికి జైలుకు వెళ్లి, పరిస్థితుల ప్రభావంతో మహానగరంలో ప్రభావశీల వ్యక్తిగా ఎలా మారాడన్నదే రెండు చిత్రాల మూల కథ. 'అశోక చక్రవర్తి' చిత్రాన్ని గ్రామీణ నేపథ్యంతో భావోద్వేగాలకు ప్రాధాన్యమిస్తూ తీశారు. కుటుంబ భావాలు, సెంటిమెంట్ అంశాలు ప్రధానంగా చూపించారు. మరోవైపు 'ధ్రువ నక్షత్రం'ను శైలీబద్ధమైన యాక్షన్ ప్రధానంగా తెరకెక్కించారు. రెండు చిత్రాలకు కథ, మాటలు అందించిన రచయితలు పరుచూరి సోదరులే కావడం విశేషం. కథ ఒకటేనన్న విషయం బయటకు రాకముందే రెండు సినిమాలు విడుదల కావడంతో అప్పట్లో విమర్శలు కూడా వచ్చాయి. విడుదల అనంతరం వసూళ్ల పరంగా పరిశీలిస్తే 'ధ్రువ నక్షత్రం' మంచి విజయాన్ని అందుకుంది. 'అశోక చక్రవర్తి' మాత్రం ఆశించిన స్థాయిలో ప్రదర్శన ఇవ్వలేకపోయింది. దీంతో ఈ క్లాష్ పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. ఒకే కథతో వచ్చిన రెండు చిత్రాల్లో వెంకటేష్ నటించిన చిత్రం పైచేయి సాధించిందనే అభిప్రాయం బలపడింది. ఇప్పటికీ ఈ సంఘటన తెలుగు సినీ చరిత్రలో అరుదైన పోటీగా గుర్తించబడుతోంది. అభిమానులు ఈ ఇద్దరు ప్రముఖ నటులు కలిసి ఓ బహు నాయకుల చిత్రంలో నటించాలని ఆశిస్తూ ఉంటారు. ఇటీవల ఇద్దరూ పరస్పరం కలిసి పనిచేయాలనే ఆసక్తి వ్యక్తం చేసినట్లు వార్తలు రావడంతో మళ్లీ ఆ కలయికపై చర్చలు మొదలయ్యాయి. అయితే ఆ ప్రాజెక్టు ఎప్పుడు కార్యరూపం దాల్చుతుందన్నది భవిష్యత్తు చెప్పాల్సి ఉంది.

## పవర్‌ఫుల్ షాట్ కొట్టిన హార్దిక్ పాండ్యా..



**అహ్మదాబాద్** టీ20 ప్రపంచకప్‌కు సిద్ధమవుతున్న భారత జట్టును గాయాల సమస్య వెంటాడుతోంది. తాజాగా అహ్మదాబాద్‌లో జరిగిన సాధన సమయంలో కీలక ఘటన చోటుచేసుకుంది. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కొట్టిన బలమైన షాట్ నేరుగా వేగబౌలర్ మొహమ్మద్ సిరాజ్ మోకాలికి తగలడంతో ఆయన గాయపడ్డాడు. బంతి తీవ్ర వేగంతో తగలడంతో సిరాజ్ నొప్పితో ఇబ్బంది పడినట్లు జట్టు వర్గాలు తెలిపాయి. వెంటనే వైద్య సిబ్బంది పరిశీలించి చికిత్స అందించారు. టోర్నీ ప్రారంభానికి ముందు గాయపడిన హర్షిత్ రాణా స్థానంలో చివరి నిమిషంలో సిరాజ్‌కు అవకాశం లభించింది. గ్రూప్ దశలో అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించాడు. అనంతరం జరిగిన మ్యాచ్‌లలో జస్ప్రీత్ బుమ్రా (జస్ప్రీత్ బుమ్రా), అర్షదీప్ సింగ్ (అర్షదీప్ సింగ్)లకు ప్రాధాన్యం ఇచ్చారు. సూపర్ ఎనిమిది దశలో వరుణ్ చక్రవర్తి కీలకంగా మారనున్నట్లు భారత బౌలింగ్ శిక్షకుడు మోర్నీ మోర్కెల్తె లిపారు. ఆదివారం దక్షిణాఫ్రికాతో భారత్ తలపడనున్న నేపథ్యంలో జట్టు కూర్పుపై ఆసక్తి నెలకొంది. సిరాజ్ గాయ తీవ్రతపై వైద్య బృందం నివేదిక ఇచ్చిన తరువాతే అతని అందుబాటు పై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## 'ఒత్తిడికి లోనవ్వను నా ఆటను మార్చుకోను' ప్రపంచకప్ వైఫల్యంపై అభిషేక్ శర్మ స్పష్టం



**అహ్మదాబాద్** మూడో టీ20 ప్రపంచకప్ లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారత జట్టు కీలక దశకు చేరుకుంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత్ ఆదివారం అహ్మదాబాద్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. పరస్పర రికార్డులు 5–2తో భారత్‌కు అనుకూలంగా ఉన్నప్పటికీ, ఓపెనర్ అభిషేక్ శర్మ ఫామ్ మాత్రం జట్టుకు ఆందోళన కలిగిస్తోంది. దూకుడైన బ్యాటింగ్‌తో భారీ స్కోర్లకు పునాది వేయగల అభిషేక్ శర్మ ఈ టోర్నీలో వరుసగా విఫలమవుతున్నాడు. లీగ్ దశలో అమెరికా, పాకిస్థాన్, నెదర్లాండ్స్‌పై సున్నాకే వెనుదిరిగాడు. దీంతో అతని స్థానంలో సంజూ శాంసన్‌ను ఆడించాలనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తనపై వస్తున్న విమర్శలకు అభిషేక్ శర్మ ఘాటుగా స్పందించాడు. "నా బ్యాటింగ్‌ను నేను ఆస్వాదిస్తున్నాను. రెండేళ్ల క్రితమే ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకున్నాను. ఒత్తిడి నాకు కొత్త కాదు. ఎత్తుపల్లాలు సహజం. కొన్ని మ్యాచ్‌ల్లో పరుగులు వస్తాయి, కొన్ని మ్యాచ్‌ల్లో రావు. అయినప్పటికీ నా ఆటను మార్చుకోను. మైదానంలో బాగా ఆడటం నా చేతుల్లోనే ఉంది" అని అభిషేక్ శర్మ స్పష్టం చేశాడు. ఇటీవల ఆసియా కప్‌లో అద్భుత ప్రదర్శనతో టోర్నమెంట్ ఉత్తమ ఆటగాడిగా నిలిచిన అభిషేక్ శర్మ, ఈ ప్రపంచకప్‌లో మాత్రం నిరాశపరుస్తున్నాడు. అయినప్పటికీ శిక్షకుడు మోర్నీ మోర్కెల్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అతడికి మద్దతుగా నిలిచారు. సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, "అభిషేక్ శర్మ గురించి మాకు ఎలాంటి సందేహం లేదు. గత రెండేళ్లుగా జట్టుకు ఎంతో చేశాడు. ఇది సమిష్టి ఆట. ఇప్పుడు అతడికి మేము అండగా నిలవాల్సిన సమయం" అని తెలిపారు. సూపర్ ఎనిమిది దశలో అభిషేక్ శర్మ బ్యాట్ మళ్లీ మెరవాలని అభిమానులు ఆశిస్తున్నారు. దక్షిణాఫ్రికాతో జరగనున్న కీలక పోరులో అతడి ప్రదర్శనపై అందరి దృష్టి నిలిచింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com